TGTEL/2026/A1889

# హైదరాబాద్ మిర్రర్

ప్రతి ఉదయం.. జన హృదయం

ఎడిటర్ & పబ్లిషర్ : మాకం గంగాధర్ సంపుటి : 01 సంచిక :66 06 శనివారం, జూన్ 2026 వేల : 5/-

Circulation : Hyderabad, Rangareddy, Nalgonda, Yadadri Bhuvanagiri, Suryapet, Mahabubnagar, Khammam, Nizamabad, Sangareddy, Adilabad



02

## అసమ్మతికి కళ్లెం వేసే యత్నం

లోక్‌సభకు పోటీ చేసే యోచనలో మమత



02

## యధాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు

ద్రవ్యపరపతి విధానం ప్రకటించిన ఆర్‌బిఐ

రెపోరేటును యధాతథంగా కొనసాగిస్తూ నిర్ణయం

ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా వెల్లడి



## అత్మనిర్భర్ భారత్', దేశ దృఢ సంకల్పన్ని విమర్శిస్తుంటారు

దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారు

సూరత్ సభలో రాహుల్‌పై ప్రధాని మోడీ పరోక్ష విమర్శలు

02

## పాలన చేతగాక పోతే రాజీనామా చేయండి

ధాన్యం కొనుగోళ్లకు ప్రణాళిక లేకుంటే ఎలా

కేంద్రాన్ని తిడుతూ సమస్యలను దాటవేస్తారా

సిఎం రేవంత్‌పై మండిపడ్డ ఎంపి అర్వింద్



హైదరాబాద్,జూన్5హైదరాబాద్ మిర్రర్

పాలన చేతకాకపోతే ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేయాలని నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్.. సీఎం రేవంత్ రెడ్డిపై విమర్శలు గుప్పించారు. బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన పలు కీలక వ్యాఖ్యలు చేశారు.ధాన్యం కొనుగోలు విషయంలో కేంద్ర ప్రభుత్వంపై ఆరోపణలు చేస్తూ, బీజేపీ నేతల ఇళ్ల ముందు ధాన్యం పోస్తామని సీఎం రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు బాధ్యతారాహిత్యంగా ఉన్నాయని అన్నారు.

మిగతా 2 లో

## మీ పదేళ్ల పాలన నా రెండున్నరేళ్ల పాలనపై చర్చిద్దామా



డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిన చోట మీరు ఓట్లు అడగండి

ఇందిరమ్మ ఇళ్లు కట్టిన దగ్గర మేం ఓట్లు అడుగుతాం

ఎంపిగా గెలిపిస్తే పాలమూరు ఒరగబెట్టిందేమీ లేదు

మీకు డిపాజిట్లు వస్తే.. నా పేరు మార్చుకుంటా

నిలిచిపోయిన ప్రాజెక్టుల పునరుద్ధరణెళి మా లక్ష్యం

జడ్చర్ల సభలో కెసిఆర్‌కు సిఎం రేవంత్ సవాల్



జడ్చర్ల,జూన్ 5హైదరాబాద్ మిర్రర్

నీ పదేళ్ల పాలన.. నా రెండున్నరేళ్ల పాలనపై చర్చకు సిద్ధమా? అంటూ కేసీఆర్‌కు సీఎం రేవంత్‌రెడ్డి సవాల్ విసిరారు. నీ పేరు కేసీఆర్ అయితే చర్చకు రా.. ఈ చర్చలో ఓడితే తాను దేనికైనా సిద్ధమని కేసీఆర్‌కు సీఎం రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. బీఆర్‌ఎస్ అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌పై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శుక్రవారం జడ్చర్ల పరజాపాలన-ప్రగతి ప్రణాళిక సభ వేదికపై నుంచి నిప్పులు చెరిగారు.డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు కట్టిన చోట మీరు ఓట్లు అడగండని కేసీఆర్‌కు సీఎం రేవంత్ సూచించారు. ఇందిరమ్మ ఇళ్లు కట్టిన దగ్గర మేం ఓట్లు అడుగుతామన్నారు.

మిగతా 2 లో

## పరిరక్షణ బాధ్యత అందరిదీ అని గుర్తించాలి

పర్యావరణంతో సంబంధం లేదని

అనలేం

కృష్ణకాంత్

పార్క్‌లో మొక్కలు నాటిని మంత్రి పొన్నం



02

## సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసిన చేనేత

థ్రెడ్ పోచంపల్లి చేనేత ఎగ్జిబిషన్ ప్రారంభం

7వ తేదీ వరకు కొనసాగనున్న చేనేత ప్రదర్శన.

పోచంపల్లి చేనేత కళకు అంతర్జాతీయ గుర్తింపు

మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

02



## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం



నిధులు,నియామకాలు, నీళ్లలో వైఫల్యం

బిజెపి కోసం ప్రజలు ఆశగా చూస్తున్నారు

పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు

మహబూబాబాద్,జూన్5హైదరాబాద్ మిర్రర్

తెలంగాణ ప్రజలు బీజేపీ వైపు ఆశగా చూస్తున్నారని ఆ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్‌రావు అన్నారు. శుక్రవారం బీజేపీ కార్యకర్తల శిక్షణ కార్యక్రమంలో రాంచందర్‌రావు పాల్గొన్నారు.ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. బీఆర్‌ఎస్ పాలనలో నిధులు, నియామకాలు, సాగునీటి వ్యవస్థల్లో వైఫల్యాలు జరిగాయని విమర్శించారు.

మిగతా 2 లో

## ప్రజలు లక్ష్యంగా రాజకీయ పార్టీని నడిపిస్తా

ఆసక్తికరంగా తమిళనాడు రాజకీయాలు

కొత్త పార్టీ పెటట్టబోతున్న అన్నామలై

బిజెపికి భారం కాకూడదనే బయటకు వచ్చా

ఒంటరిగా పోటీచేయాలన్న తనవాదనను పట్టించుకోని బిజెపి

గతంలో రజనీకాంత్ సార్ తనతో కలవమని కోరారు

మీడియా సమావేశంలో మాజీ బిజెపి నేత అన్నామలై



చెన్నై,జూన్5హైదరాబాద్ మిర్రర్

తమిళనాడు రాజకీయాల్లో కొంతకాలంగా ఆసక్తి పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఇంతకాలం సీఎం విజయ్‌పై ఉన్న దృష్టి.. ఇప్పుడు అన్నామలై వైపు మళ్లింది. ఆయన ఇప్పటికే భాజపాను వీడగా.. తన రాజకీయ భవిష్యత్తు గురించి తాజాగా మీడియాతో మాట్లాడారు.

మిగతా 2 లో

# సంస్కృతి సాంప్రదాయాలను విశ్వవ్యాప్తం చేసిన చేనేత

మొదటిపేజీ తరువాయి

హైదరాబాద్,జూన్5హైదరాబాద్ మిర్రర్

తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న థ్రెడ్ పోచంపల్లి చేనేత వస్త్ర ప్రదర్శనను రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత మరియు జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ప్రారంభించారు. పోచంపల్లి ఇక్కత్ చేనేత కళకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపు ఉందని, ఇక్కడి నేతన్నల నైపుణ్యం తెలంగాణకు గర్వకారణమని అన్నారు. వేల సంవత్సరాల చరిత్ర కలిగిన చేనేత సంప్రదాయాన్ని భావితరాలకు అందించడం మనందరి బాధ్యత అని పేర్కొన్నారు. పోచంపల్లి ఇక్కత్ వస్త్రాలకు లభించిన జియోగ్రాఫికల్ ఇండికేషన్ ట్యాగ్ ఇక్కడి కళాకారుల సృజనాత్మకతకు, నైపుణ్యానికి దక్కిన అంతర్జాతీయ గుర్తింపని మంత్రి తెలిపారు. భూదాన్ ఉద్యమానికి చారిత్రక కేంద్రంగా నిలిచిన పోచంపల్లికి ప్రత్యేక స్థానం ఉందని, పోచంపల్లి రుమాళ్లు, ఇక్కత్ చీరలకు ప్రపంచ మార్కెట్‌లో మరింత ప్రాచుర్యం కల్పించాల్సిన అవసరం ఉందన్నారు. చేనేత రంగం అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందనన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో గత రెండున్నర సంవత్సరాల్లో చేనేత రంగం అభివృద్ధి, కార్మికుల సంక్షేమం కోసం సుమారు రూ.1,400 కోట్లకు పైగా ఖర్చు చేశామని తెలిపారు. నేతన్నల ఉపాధికి ఎటువంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా నిలుస్తుందని హామీ ఇచ్చారు. గ్లోబలైజేషన్ పోటీని ఎదుర్కొనేందుకు రాష్ట్రంలో ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హ్యాండ్లూమ్ టెక్నాలజీ ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. ఈ సంస్థ ద్వారా చేనేత కుటుంబాల పిల్లలకు ఆధునిక డిజైన్లు, నూతన సాంకేతిక పరిజ్ఞానం, మార్కెట్ అవసరాలకు అనుగుణమైన శిక్షణ అందించి అంతర్జాతీయ స్థాయిలో పోటీ పడేలా తీర్చిదిద్దుతున్నామని చెప్పారు. డూప్లికేట్ ఉత్పత్తుల వల్ల చేనేత బ్రాండ్‌కు కలిగే నష్టాన్ని నివారించడంలో కూడా ఆధునిక సాంకేతికత కీలక పాత్ర పోషిస్తుందని పేర్కొన్నారు. ప్రదర్శనను విజయవంతంగా నిర్వహించిన జిల్లా కలెక్టర్ అనురాగ్ జయంతి గారిని మంత్రి ప్రత్యేకంగా అభినందించారు. రాబోయే మూడు రోజుల పాటు నిర్వహించనున్న ఈ ప్రదర్శనకు మరింత మంది ప్రజాప్రతినిధులు హాజరయ్యేలా చర్యలు తీసుకుని చేనేత కళాకారులకు ప్రోత్సాహం అందించాలని అధికారులను ఆదేశించారు. మంత్రి కోమటిరెడ్డి మాట్లాడుతూ..పోచంపల్లి నేతన్నలు అగ్గిపెట్టెలో పట్టేంత సన్నని చీరలను నేసి ప్రపంచాన్ని ఆశ్చర్యపరిచారు. అందుకే పోచంపల్లి 'సిల్క్ సిటీ ఆఫ్ ఇండియా'గా ఖ్యాతి గడించింది. ఈ ఎగ్జిబిషన్ ద్వారా చేనేత కార్మికులకు మరిన్ని మార్కెటింగ్ అవకాశాలు, వారి శ్రమకు తగిన ఆదాయం లభించాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, టెక్స్టైల్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు సహకారంతో ఈ ఎగ్జిబిషన్ నిర్వహించడం ఆనందంగా ఉందన్నారు. చేనేత కార్మికుల అపూర్వ నైపుణ్యాన్ని ప్రపంచానికి పరిచయం చేయడంతో పాటు వారికి మెరుగైన మార్కెట్ అవకాశాలు కల్పించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ రంగంపై ఆధారపడి జీవిస్తున్న ఉమ్మడి నల్లగొండ జిల్లా నేతన్నలందరికీ అభినందనలు తెలిపారు. ÷ూదాద్రి భువనగిరి జిల్లాలో సుమారు 12 వేల మంది చేనేత కార్మికులు, అనుబంధ వృత్తిదారులు తమ జీవనోపాధిని ఈ రంగంపైనే ఆధారపడి కొనసాగిస్తున్నారని మంత్రి తెలిపారు. వారి కష్టానికి తగిన గుర్తింపు, ఉత్పత్తులకు విస్తృత మార్కెట్, మెరుగైన ఆదాయం కల్పించాలనే లక్ష్యంతో ఈ ఎగ్జిబిషన్ నిర్వహించడం అభినందనీయమన్నారు. పోచంపల్లి ఇక్కత్, పుట్టపాక తెలియా రుమాలు వంటి భౌగోళిక గుర్తింపు (ఉఎ) పొందిన ఉత్పత్తులు యాదాద్రి భువనగిరి జిల్లాకు ప్రపంచవ్యాప్తంగా ప్రత్యేక గుర్తింపును తీసుకువచ్చాయని మంత్రి పేర్కొన్నారు. ఈ ఎగ్జిబిషన్ చేనేత కళ, నేతన్నల అపూర్వ నైపుణ్యం, సంప్రదాయ వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పే వేదికగా నిలుస్తుందన్నారు. ఇక్కడి నేతన్నలు ఇక్కత్, డబుల్ ఇక్కత్ పద్ధతుల్లో పత్తి, పట్టు, సికో వస్త్రాలను తయారు చేస్తూ ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారని తెలిపారు. కార్యక్రమంలో భువనగిరి ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## అత్మనిర్భర్ భారత్', దేశ దృఢ సంకల్పన్ని విమర్శిస్తుంటారు

న్యూఢిల్లీ,జూన్5హైదరాబాద్ మిర్రర్

దేశంలో కొందరు నిరాశావాదులు ఉన్నారనీ, 'అత్మనిర్భర భారత్' ప్రచారాన్ని, దేశ దృఢ సంకల్పాన్ని విమర్శించడమే వీళ్లు పనిగా పెట్టుకున్నారని లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీపైన, కాంగ్రెస్ పార్టీపైనా ప్రధాని నరేంద్ర మోదీ విమర్శలు గుప్పించారు. ఇతర దేశాలపై ఆధారపడం వల్ల ఏ దేశం తాను నిజంగా సాధించాల్సిన అభివృద్ధిని అందుకోలేదన్న విషయాన్ని వీరు విస్మరిస్తున్నారని విమర్శించారు. గుజరాత్‌లోని సూరత్‌లో శుక్రవారంనాడు జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోడీ మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అలజడలు, అస్థిరతను వ్యాప్తి చేయడం ద్వారా అవకాశాలు పొందాలని కోరుకుంటోందని, అయితే దేశ ప్రజలకు వీరి పన్నాగాలను ఎప్పటికప్పుడు తిప్పికొడుతూ వస్తున్నారని ప్రధాని అన్నారు. 'గుజరాత్ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అడ్రెస్ లేకుండా చేసారు. కాంగ్రెస్ అధికారంలో ఉన్న చోట్ల కూడా వారి అవకతవకల పాలనపై ప్రజలు అసంతృప్తితో ఉన్నారు. ఇటీవల హిమాచల్ ప్రదేశ్ స్థానిక సంస్థల ఎన్నికల్లో వచ్చిన ఫలితాలే ఇందుకు ఉదాహరణ. అక్కడ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉన్నప్పటికీ ఆ పార్టీ దారుణమైన ఓటమి చవిచూసింది. కాంగ్రెస్ అవకతవకల పాలనను హిమాచల్ ప్రజలు తిప్పికొట్టారు. దీనికి ముందు హర్యానాలో జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ఓడిపోయింది. పంజాబ్ ప్రజలు కూడా ఆ పార్టీకి స్పష్టమైన సందేశం ఇచ్చారు. అల్లకల్లోలంలో అవకాశాలు వెతుక్కోవడం అనే కాంగ్రెస్ రాజకీయం ఎప్పటికీ పనిచేయదు' అని మోదీ అన్నారు. కర్ణాటకలో కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకే ముఖ్యమంత్రిని కూడా మార్చాల్సి వచ్చిందని ఇటీవల అక్కడ జరిగిన పరిణామలపై మోదీ వ్యాఖ్యానించారు. దేశ ప్రజలు తమ కలలు, ఆకాంక్షలను కార్యరూపంలోకి రావాలనే పట్టుదలతో ఉన్నారని, దేశ ప్రజల సమష్టి సంకల్పంతో ఏదైనా సాధించవచ్చని అన్నారు. ఇటీవల కాలంలో అనేక సంక్షోభాలను ప్రపంచం ఎదుర్కొందని, తొలుత కోవిడ్ సంక్షోభం, ఆ తర్వాత ఇంధన సంక్షోభం కుదిపేసిందని అన్నారు. పెట్రోల్ ధరల్లో నిలకడ లేకపోవడం, సప్లయ్ చైన్స్ కుప్పకూలడం వంటివి చోటచేసుకున్నాయని, అయితే ప్రతి సంక్షోభాన్ని 140 కోట్ల మంది ప్రజలు సమష్టిగా ఎదుర్కోవడం తనకెంతో తృప్తినిచ్చిందని అన్నారు. గుజరాత్ పర్యటనలో భాగంగా సూరత్‌లో రూ.18,800 కోట్ల విలువైన పలు అభివృద్ధి ప్రాజెక్టులకు ప్రధాని శంకుస్థాపన చేశారు.

## అసమ్మతికి కళ్లెం వేసే యత్నం

కోల్‌కతా,జూన్5హైదరాబాద్ మిర్రర్

తృణమూల్ కాంగ్రెస్‌కు లోక్‌సభలోనూ అసమ్మతి పెరుగుతున్న సంకేతాలు వెలువడుతుండటంపై ఆ పార్టీ సుప్రీం మమతా బెనర్జీ లోక్‌సభకు పోటీ చేసే ఆలోచనలో ఉన్నారని తెలుస్తోంది. ఇటీవల జరిగిన పశ్చిమబెంగాల్ అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలో టీఎంసీ ఓటమి పాలై అధికారం కోల్పోయింది. 80 సీట్లు గెలుచుకుని ప్రతిపక్షానికే పరిమితమైంది. ఈ నేపథ్యంలో లోక్‌సభకు పోటీ చేసే ఆలోచనలో మమతాబెనర్జీ ఉన్నట్టు పార్టీ వర్గాల సమాచారం. బహరాంపుర్ లోక్‌సభ నియోజకవర్గం నుంచి మమతా బెనర్జీ పోటీ చేసే అవకాశం ఉందని చెబుతున్నారు. ఈ నియోజకవర్గానికి ప్రస్తుతం టీఎంసీ ఎంపీ యూసఫ్ పఠాన్ ప్రాతినిధ్యం వహిస్తున్నారురు. ఆయనను రాజీనామా చేసి మమత పోటీకి మార్గం సుగమం చేయాలని కోరనున్నట్టు తెలుస్తోంది. 2011 ప్రపంచ కప్ విన్నింగ్ స్క్వాడ్‌లో ఒకరైన భారత మాజీ క్రికెటర్ పఠాన్ 2024 పార్లమెంటు ఎన్నికల్లో బహరాంపుర్ నుంచి గెలిచారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేత అధీర్ రంజన్ చౌదరిపై 85,000 ఓట్ల ఆధిక్యంతో పఠాన్ గెలుపొందారు. మమతా బెనర్జీ గతంలోనూ లోక్‌సభ సభ్యురాలిగా ఉన్నారు. కోల్‌కతా సౌత్ నుంచి ఆరుసార్లు ఎంపీగా గెలిచారు. అయితే తొలి ఎన్నిక మాత్రం జాదవ్‌పుర్ నియోజకవర్గం నుంచి సీపీఐ అగ్రనేత సోమనాథ్ ఛటర్జీపై పోటీ చేసి గెలుపొందారు. 2011లో బెంగాల్ అసెంబ్లీకి వెళ్లేంతవరకూ లోక్‌సభ సభ్యురాలిగానే ఆమె ఉన్నారు. రైల్వేమంత్రిగానూ పనిచేశారు. ఆ ఏడాది జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో టీఎంసీ ఘనవిజయం సాధించింది. కాగా, ఇటీవల కాలంలో పార్టీ నాయకత్వం పనితీరుపై లోక్‌సభ టీఎంసీ సీనియర్ ఎంపీల్లో అసమ్మతి తలెత్తెది. కొందరు పార్టీ వీడే ఆలోచనలో ఉన్నారనే ప్రచారం కూడా జరుగుతోంది. మమతకు సన్నిహితురాలిగా పేరున్న పార్టీ సీనియర్ ఎంపీ కాకోలి ఘోష్ దస్తిదార్ బహిరంగంగానే ఇటీవల తన అసంతృప్తిని వ్యక్తం చేశారు. బరాసత్ నుంచి నాలుగు సార్లు ఎంపీగా ఉన్న ఆమె లోక్‌సభలో తనపై అనుచితంగా మాట్లాడుతున్నారంటూ టీఎంసీ ఎంపీ కల్యాణ్ బెనర్జీపై లోక్‌సభ స్పీకర్ ఓంబిర్లాకు ఫిర్యాదు చేశారు. పార్టీ పనితీరును ప్రశ్నించిన సీనియర్ ఎంపీల్లో సుఖేందు శేఖర్ రాయ్, శాంతను సేన్ సైతం ఉన్నారు. ఇప్పటికే పశ్చిమబెంగాల్ అసెంబ్లీలో తిరుగుబాటును టీఎంసీ ఎదుర్కొంటోంది. టీఎంసీ బహిష్కృత నేత రితబ్రత బెనర్జీని అసెంబ్లీలో ప్రతిపక్ష నేతగా పార్టీకి చెందిన 57 మంది ఎమ్మెల్యేలు ఎన్నుకున్నారు. స్పీకర్ రతీంద్ర బోస్ కూడా ఈ నియామకాన్ని గుర్తించారు. ఈ క్రమంలో ముందుగా లోక్‌సభలో అసమ్మతికి క్లళెం వేసేందుకు సభలో అడుగుపెట్టాలనే ఆలోచనలో మమతా బెనర్జీ ఉన్నట్టు పార్టీ వర్గాలు చెబుతున్నాయి.

మొదటిపేజీ తరువాయి

## మీ పదేళ్ల పాలన నా రెండున్నరేళ్ల పాలనపై చర్చిద్దామా

మీకు డిపాజిట్లు వస్తే.. నా పేరు మార్చుకుంటానని సీఎం రేవంత్ రెడ్డి కుండబద్దలు కొట్టారు. రాసి పెట్టుకో కేసీఆర్.. పాలమూరులో మీ జెండా ఎగరనివ్వమని హెచ్చరించారు. పాలమూరు ప్రాజెక్టుకు డిసెంబర్‌లోగా 90 టీఎంసీలు నీటిని సాధిస్తామని సీఎం రేవంత్ రెడ్డి ప్రకటించారు. నీటి సమస్యలపై పక్క రాష్ట్రాలతో చర్చలు వద్దా? అని కేసీఆర్ తీరును ఎండగట్టారు. తాను చర్చలు చేస్తానంటే బురద జల్లుతున్నారని మండిపడ్డారు. ఏపీతో చర్చలు జరుపుతామని ఈ సందర్భంగా సీఎం రేవంత్ స్పష్టం చేశారు. తెలంగాణలో ఎన్నో ఏళ్లుగా నిలిచిపోయిన ప్రాజెక్టుల పునరుద్ధరణెళి తన లక్ష్యమని సీఎం రేవంత్ ప్రకటించారు. వలసలు, ఆత్మహత్యల కష్టనష్టాలు మనకు తెలుసునన్నారు. కేసీఆర్ మహబూబ్‌నగర్ ఎంపీగా ఉన్నప్పుడే తెలంగాణ వచ్చిందని గుర్తు చేశారు. కరీంనగర్ నుంచి వలస వచ్చిన కేసీఆర్‌ను గెలిపించారని వివరించారు. ఎంపీగా గెలిచిన కేసీఆర్ కనీసం ప్రజలను కలవడానికి కూడా రాలేదన్నారు. కష్టకాలంలో ఆదుకున్న పాలమూరును కేసీఆర్ పట్టించుకోలేదని చెప్పారు. ఉమ్మడి పాలమూరు జిల్లాకు కేసీఆర్ ఎన్నో హామీలు ఇచ్చారు కానీ కేసీఆర్ చేసిందేమీ లేదన్నారు. పాలమూరు నుంచి పారిపోయిన కేసీఆర్ ద్రోహి అవుతారా? లేక నేనా? అని ప్రశ్నించారు. పాలమూరు జిల్లాలో ఏ ఒక్క ప్రాజెక్టును కూడా పూర్తి చేయలేదంటూ కేసీఆర్‌పై మండిపడ్డారు. బీఆర్ఎస్ నేతలు పాదయాత్ర చేస్తామంటున్నారని సీఎం రేవంత్ వ్యంగ్యంగా అన్నారు. కాశీ వరకు పొర్లు దండాలు చేసినా మీ పాపాలను ఎవరూ మరిచిపోరని ఆ పార్టీ నేతలకు స్పష్టం చేశారు. కేసీఆర్ ఎప్పుడైనా రైతుల కష్టాల గురించి ఆరా తీశారా? అని ప్రశ్నించారు. మేక వన్నె పులిలాంటి కేసీఆర్‌ను ప్రజలు ఎప్పటికీ నమ్మరని పేర్కొన్నారు. కేసీఆర్ తర్వాత ఆయన కొడుకు, మనవడు రాజ్యాలు ఏలుతారా? అని నిలదీశారు. నాడు మిడ్జిల్ నుంచి తాను జెడ్పిటిసిగా గెలిచానని గుర్తు చేశారు. 2006లో మీరు నాటిన మొక్కే ఇప్పుడు వృక్షమై మీ ముందుందని ప్రజలను ఉద్దేశించి సీఎం రేవంత్ వ్యాఖ్యానించారు. నాడు మీరు గెలిపించిన ఈ జెడ్పిటిసి ఇప్పుడు రాష్ట్రానికి సీఎం అయ్యారని వివరించారు. కేసీఆర్ కాళేశ్వరం కడితే కూలేశ్వరం అయ్యిందని ఎద్దేవా చేశారు. మన ప్రాంతాన్ని అభివృద్ధి చేసుకోవాలంటే మనవాళ్లే ఉండాలన్నారు. ఆత్మగౌరవంతో బతకాలంటే ఇందిరమ్మ ఇల్లు ఉండాలని తెలిపారు.

మొదటిపేజీ తరువాయి

## పరిరక్షణ బాధ్యత అందరిదీ అని గుర్తించాలి

హైదరాబాద్,జూన్5హైదరాబాద్ మిర్రర్

ప్రపంచ పర్యావరణ దినోత్సవంతో నాకు సంబంధం లేదని ఎవ్వరూ అనుకోవద్దని హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. అశోక చక్రవర్తి ఆనాడు మొక్కలు నాటారని.. ఈరోజు కూడా అది జ్ఞాపకం చేసుకుంటామని అన్నారు. భవిష్యత్తును దృష్టిలో పెట్టుకొని ప్రతి ఒక్కరూ విధిగా మొక్కలను నాటాలని కోరారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా కృష్ణకాంత్ పార్క్‌లో హైదరాబాద్ ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ మొక్కలు నాటారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ.. ప్రజాపాలన – ప్రగతి ప్రణాళిక 99 రోజుల్లో భాగంగా 12 రోజుల పాటు ఫారెస్ట్ డిపార్ట్‌మెంట్ కార్యక్రమాలు జరుగుతున్నాయన్నారు. ఢిల్లీ కాలుష్యపు కోరల్లో చిక్కుకుందని మంత్రి తెలిపారు. హైదరాబాద్‌లో అలాంటి పరిస్థితి రావొద్దని రాష్ట్ర ప్రభుత్వం భావిస్తోందన్నారు. వాహనాల వాడకం వల్ల పొల్యూషన్‌ను తగ్గించి పర్యావరణాన్ని కాపాడొచ్చన్నారు. భవిష్యత్తులో వర్షాలు రాకుండా ఉండే పరిస్థితి ఏర్పడుతుందని.. అందరూ నీటిని ఆదా చేయాలని సూచించారు. బోర్లు వేస్తే నీరు వచ్చే పరిస్థితులు లేవన్నారు. ప్రతి ఇంట్లో ఇంకుడు గుంతలు ఏర్పాటు చేసుకోవాలని, ప్రతి ఇంట్లో మొక్కలు నాటుకోవాలని కోరారు. ఎ÷–లాస్టిక్‌ను నియంత్రించాలని అన్నారు. భూమిలో కలిసి పోయే వ్యర్థాలను వాడితే మంచిదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు.

మొదటిపేజీ తరువాయి

## బిఆర్ఎస్ బాటలోనే కాంగ్రెస్ ప్రభుత్వం

కాంగ్రెస్ ప్రభుత్వం.. అవినీతి, నిర్లక్ష్యంతో పాలన సాగిస్తోందని వ్యాఖ్యానించారు. రైతు రుణమాఫీ హామీ పూర్తిగా అమలు కాలేదని తెలిపారు. తెలంగాణ అభివృద్ధికి 'డబుల్ ఇంజిన్ సర్కార్' అవసరమని వెల్లడించారు. 2014 తర్వాత దేశంలో సంక్షేమం, అభివృద్ధి సమన్వయంతో ముందుకు సాగుతోందని రాంచందర్‌రావు అన్నారు. బీజేపీ కార్యకర్తలు ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్, సోషల్ మీడియా వంటి ఆధునిక సాంకేతికతను వినియోగించుకోవాలని సూచించారు. సాంకేతికతతో పాటు ప్రజలతో ప్రత్యక్ష సంబంధాలు కొనసాగించాలన్నారు. శిక్షణా తరగతుల్లో చర్చించిన 12 అంశాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించాలని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, బీజేపీ సిద్ధాంతాలను ప్రజలకు చేరవేయాలని నేతలకు రాంచందర్‌రావు సూచించారు.

మొదటిపేజీ తరువాయి

## ప్రజలు లక్ష్యంగా రాజకీయ పార్టీని నడిపిస్తా

బిజెపికి రాజీనామా చేసిన మాజీ ఐపీఎస్ అధికారి అన్నామలై కొత్త పార్టీ పెట్టబోతున్నట్లు ప్రకటించారు. వచ్చే ఎన్నికల్లో తమ పార్టీ పోటీ చేస్తుందన్నారు. కొత్త రాజకీయ ఉద్యమం చేయబోతున్నట్లు అన్నామలై తెలిపారు. భారతీయుడిగా, తమిళుడిగా గర్విస్తున్నానని, తన ఆలోచనలకు అనుగుణంగా ముందుకెళ్తానని స్పష్టం చేశారు. తమిళనాడు అభివృద్ధే తన ప్రథమ ప్రాధాన్యమన్నారు. అన్నామలై శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. మార్పు కోసమే బీజేపీలో చేరానన్నారు. రాజీనామా ఆమోదించిన బీజేపీ హైకమాండ్‌కు ధన్యవాదాలు తెలిపారు. ప్రధాని మోదీ అంటే తనకు ఎంతో గౌరవం ఉందని అన్నారు. 'తమిళనాడులో బీజేపీ ఒంటిరిగా పోటీ చేయాలని ఆశించా. 18 నెలలుగా బీజేపీతో విభేదాలు ఉన్నాయి. బీజేపీకి నేను భారంగా ఉండాలనుకోవడం లేదు. అందుకే బీజేపీకి రాజీనామా చేశా. 2025 డిసెంబర్ నెలలోనే అధిష్ఠానానికి రాజీనామా గురించి చెప్పా. అసెంబ్లీ ఎన్నికలు పూర్తయ్యే వరకు పార్టీలో ఉన్నా'అని అన్నారు. 'ఈ సమయంలో తమిళనాడుకు కొత్త పార్టీ అవసరమా అని అడిగితే.. కచ్చితంగా అవసరమే అని అన్నామలై అన్నారు. ఓ షాపునకు వెళ్లి టూత్‌పేస్టో.. బియ్యమో.. కందిపప్పో కొంటున్నపుడు పది షాపులు తిరుగుతాము. రేటు, నాణ్యత చెక్ చేసి కొంటాం. ఎందుకంటే అవి మన శరీరంలోకి పోయేవి. ఇప్పుడు ఎన్ని పార్టీలు ఉన్నా కూడా పార్టీ నాయకుడు ఎలాంటి వాడో ప్రజలు చూస్తారు. పక్కంటి వాళ్లను చూసినట్లే ప్రజలు మమ్మల్ని చూడబోతున్నారు. దూరం నుంచి ప్రజలకు అభివాదం చేసే రాజకీయాలకు మేము దూరం. కల్ట్ పాలిటిక్స్ నుంచి బయటకు రావాలి. రాజకీయాలను మారుస్తాం అంటున్నారు.

మొదటిపేజీ తరువాయి

## యధాతథంగా ఆర్‌బిఐ కీలక వడ్డీరేట్లు

ముంబై,జూన్5హైదరాబాద్ మిర్రర్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ కీలక వడ్డీరేట్లను మరోసారి యథాతథంగా ఉంచింది. ఈ మేరకు ద్రవ్య పరపతి విధాన సమీక్ష నిర్ణయాలను ఆర్‌బీఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా శుక్రవారం వెల్లడించారు. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తున్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం. ఇంతకుముందు ఫిబ్రవరి, ఏప్రిల్ నెలల్లో జరిగిన ద్రవ్య పరపతి సమీక్షల్లోనూ రిజర్వ్ బ్యాంక్ వడ్డీరేట్లను మార్చకుండా ఇలాగే ఉంచింది. అంతర్జాతీయ మార్కెట్లో అస్థిరత, పశ్చిమాసియా సంక్షోభం కొనసాగుతున్న తరుణంలో దేశీయ ఆర్థిక వ్యవస్థను సురక్షితంగా ఉంచేందుకే ఆర్‌బీఐ ఈ నిర్ణయం తీసుకున్నట్టు ప్రకటించింది. ఈసారి రెపో రేటులో ఎలాంటి మార్పు లేదని, 5.25 శాతం వద్దే కొనసాగిస్తు న్నట్లు తెలిపారు. కీలక వడ్డీరేట్లను ఆర్‌బీఐ సవరించకపోవడం వరుసగా ఇది మూడోసారి కావడం గమనార్హం.ఈ ఏడాది ఫిబ్రవరి, ఏప్రిల్‌లో జరిగిన సమీక్షల్లోనూ ఈ వడ్డీరేట్లను రిజర్వ్ బ్యాంక్ యథాతథంగా ఉంచిన సంగతి తెలిసిందే. అయితే, గతేడాది మాత్రం వీటిని పలుమార్లు సవరించింది. 2025 ఫిబ్రవరి, ఏప్రిల్‌లో కీలక వడ్డీ రేట్లను 25 బేసిస్ పాయింట్ల మేర తగ్గించిన ఆర్‌బీఐ.. జూన్ సమీక్షలో ఏకంగా 50 బేసిస్ పాయింట్లు కోత పెట్టింది. ఆ తర్వాత డిసెంబరులో మరో పావుశాతం తగ్గించింది. దీంతో గతేడాది మొత్తంగా రెపో రేటు 1.25 శాతం వరకు దిగొచ్చింది. సవాళ్ల నడుమ ప్రపంచ ఆర్థికవ్యవస్థ అనిశ్చితిలో కొనసాగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో మనకు ఎదురయ్యే ఆటుపోట్లను తక్కువ నష్టంతో తట్టుకోగలమని విశ్వాసంతో ఉన్నాం. ఇంధన ధరలు అధికంగా ఉండటంతో వృద్ధి నెమ్మదించింది.

మొదటిపేజీ తరువాయి

## పాలన చేతగాక పోతే రాజీనామా చేయండి

కొనుగోలు కేంద్రాల ఏర్పాటులో విఫలమై కేంద్రంపై నెపం మోపడం సరికాదని విమర్శించారు. రాష్ట్రంలో ఎంత పంట ఉత్పత్తి అవుతుందో ముందుగానే అంచనా వేసి ప్రణాళికలు రూపొందించకుండా కేంద్ర ప్రభుత్వంపై విమర్శలు చేయడం సరికాదని అరవింద్ వ్యాఖ్యానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి పాలన చేతకాకపోతే పదవికి రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు.దొంగ ఇసుక, మొరం రవాణా కోసం ట్రాక్టర్లు, లారీలు అందుబాటులో ఉంటే, రైతుల ధాన్యాన్ని తరలించేందుకు మాత్రం కొరత వస్తుందా? అని ప్రశ్నించారు. రాష్ట్ర ప్రభుత్వం ఎఫ్‌సీఐకి లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం బకాయిలు చెల్లించాల్సి ఉందని పేర్కొన్నారు. ధాన్యాన్ని ఇళ్ల ముందు కుమ్మరిస్తామనడం రైతులను అవమానించడమేనని అన్నారు. అలాగే ఫ్యూచర్ సిటీ ప్రాజెక్టుపైనా విమర్శలు చేసిన ఆయన, ప్రస్తుతం ఉన్న నగర సమస్యలను పరిష్కరించకుండా కొత్త నగరాల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందన్నారు. నిరుద్యోగ భృతి, గ్రామీణ అభివృద్ధి, సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణ వంటి అంశాల్లో కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. తెలంగాణ ప్రయోజనాలకు అనుకూలంగా ముఖ్యమంత్రి ఇప్పటివరకు కేంద్రం ముందు బలమైన వాదన వినిపించలేదని అరవింద్ విమర్శించారు. కాంగ్రెస్ నాయకత్వం, రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై పలు ప్రశ్నలు లేవనెత్తుతూ, ప్రజలకు ఇచ్చిన హామీల అమలుపై సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.

# నిజాయితీ, నిబద్ధత కలిగిన నిస్వార్థ నాయకుడు స్వర్గీయ జి. ఎల్లన్న

## - మాజీ మంత్రి హరీశ్ రావు








### తెల్లాపూర్ 'జి. ఎల్లయ్య ఎన్‌క్లేవ్'లో ఎల్లన్న విగ్రహాన్ని ఆవిష్కరించిన హరీశ్ రావు

### పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి

### ఎల్లన్న వర్ధంతి నాటికి 12 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేస్తాం





**పటాన్‌చెరు, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 05:**

కార్మిక నాయకుడు, శ్రమశక్తి అవార్డు గ్రహీత, తెలంగాణ ఉద్యమకారుడు స్వర్గీయ జి. ఎల్లన్న 85వ జయంతి ఉత్సవాలు తెల్లాపూర్‌లోని జి. ఎల్లయ్య ఎన్‌క్లేవ్‌లో ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమానికి మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ముఖ్య అతిథిగా హాజరై, ఎల్లన్న విగ్రహాన్ని ఆవిష్కరించారు. ఈ సభలో పటాన్‌చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ భూపాల్ రెడ్డి, ఎల్లన్న కుమారుడు విజయ్ ప్రతాప్, స్థానిక బీఆర్ఎస్ నాయకులు, కార్మిక సంఘాల ప్రతినిధులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఎల్లన్న కేవలం ఒక కార్మిక నాయకుడిగానే కాకుండా, చివరి శ్వాస వరకు నిలిచిన గొప్ప తెలంగాణ ఉద్యమ యోధుడని కొనియాడారు. బీహెచ్ఈఎల్ ప్రాంతంలో ఎల్లన్న పేరు తెలియని వారు, ఆయన సేవలు అందుకోని వారు ఎవరూ లేరన్నారు. ఒక సాధారణ కార్మికుడిగా ప్రస్థానాన్ని ప్రారంభించి, బీహెచ్ఈఎల్ ఐఎన్‌టీయూసీ అధ్యక్షుడిగా, రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్‌గా మరియు జాతీయ స్థాయి ఉపాధ్యక్షుడిగా ఎదిగి కార్మికుల మన్ననలు పొందారని గుర్తుచేశారు. ఆనాడు మాజీ ప్రధాని పీవీ నరసింహారావు, కోట్ల విజయభాస్కర్ రెడ్డి, బాగా రెడ్డి, మల్లికార్జున్ వంటి పెద్దల సహకారంతో పోరాడి కార్మికుల కోసం ఎంఐజీ-2 కాలనీని సాధించిన అపర భగీరథుడు ఎల్లన్న అని అన్నారు. ఉత్తర భారతదేశం నుండి వస్తున్న వారికోసం ఇక్కడి స్థానిక రిజర్వేషన్లు తొలగించినప్పుడు, నా ప్రాణం పోయినా సరే.. భూములు కోల్పోయిన తెలంగాణ బిడ్డలకే ఉద్యోగాలు దక్కాలి అని సీఐఎస్ఎఫ్ యాజమాన్యంతో నిలబడి కొట్లాడిన గొప్ప స్థానిక పక్షపాతి ఎల్లన్న అని హరీశ్ రావు అన్నారు. 1969 తొలిదశ తెలంగాణ ఉద్యమంలో డీసీఎం వ్యాన్ నుండి దూకి రెండు కాళ్లు విరిగినా, ఆసుపత్రి మంచంపై నుంచే 'జై తెలంగాణ' అని నినదించిన పోరాట పటిమ ఆయనదన్నారు. మలిదశ ఉద్యమంలో కేసీఆర్ పిలుపునివ్వగానే అండగా నిలిచి గల్లీ నుంచి ఢిల్లీ దాకా తెలంగాణ వాణిని బలంగా వినిపించారని గుర్తుచేశారు.తన ఆరోగ్యం, కుటుంబం గురించి కాకుండా నిరంతరం కార్మికులు, తెలంగాణ రాష్ట్రం కోసమే ఆలోచించిన నిస్వార్థ నాయకుడు కాబట్టే, ఈరోజు పార్టీలకు అతీతంగా అందరూ ఆయనను గుండెల్లో పెట్టుకున్నారని హరీశ్ రావు పేర్కొన్నారు. తెల్లాపూర్‌లోని ఈ కాలనీ ఫైనల్ లేఅవుట్ సమస్య వచ్చినప్పుడు ఎల్లన్న, మహిపాల్ రెడ్డి, సోమిరెడ్డి తన వద్దకు వచ్చారని.. నాటి సీఎం కేసీఆర్ గారితో రాత్రి 10 గంటలకు ఫోన్ లో మాట్లాడి కేవలం గంట వ్యవధిలో ఆర్డర్స్ తెప్పించి 'జి. ఎల్లయ్య ఎన్‌క్లేవ్' ఏర్పాటుకు అండగా నిలిచామని తెలిపారు. ప్రస్తుతం ఆవిష్కరించిన విగ్రహం ఎల్లన్న స్థాయికి తగినట్లుగా లేదని అభిప్రాయపడిన హరీశ్ రావు ఆయన ధోతీ కట్టుకొని, పంచెకట్టుతో సగర్వంగా నిలబడేలా 12 అడుగుల భారీ కాంస్య విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని స్థానిక ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డిని కోరారు. రాబోయే రెండు నెలల్లో రానున్న ఎల్లన్న గారి వర్ధంతి నాటికల్లా ఎల్ఐజీ సర్కిల్‌లో గానీ, తగిన స్థలంలో గానీ ఈ 12 అడుగుల కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించే బాధ్యతను ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి గారికి అప్పగిస్తున్నట్లు హరీశ్ రావు ప్రకటించారు. భౌతికంగా ఆయన మన మధ్య లేకపోయినా బీహెచ్ఈఎల్ ఉన్నంత కాలం ఎల్లన్న పేరు కార్మికుల గుండెల్లో చిరస్థాయిగా నిలిచి ఉంటుందని నివాళులర్పించారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్యటనను జయప్రదం చేయండి

### టిపిసిసి ఉపాధ్యక్షుడు, కమ్మ కార్పొరేషన్ చైర్మన్ బండి రమేష్

**కూకట్ పల్లి, జూన్ 05 (హైదరాబాద్ మిర్రర్) :**

ఈ నెల 8వ తేదీన సాయంత్రం 5:00 గంటలకు మియాపూర్‌లో రూ.161 కోట్ల వ్యయంతో నిర్మించనున్న సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి భూమిపూజతో పాటు పలు అభివృద్ధి పనుల శంకుస్థాపన కార్యక్రమానికి తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి హాజరుకానున్నారు. ఈ కార్యక్రమానికి సంబంధించిన ఏర్పాట్లను బండి రమేష్ జిల్లా కాంగ్రెస్ నాయకులతో కలిసి శుక్రవారం మియాపూర్‌లోని స్థలాన్ని పరిశీలించారు. మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు తోటకూర వజ్రేష్ యాదవ్, శేరిలింగంపల్లి ఎమ్మెల్యే ఆరికపూడి గాంధీ, రాష్ట్ర కార్పోరేషన్ ఛైర్మన్ చల్ల నర్సింహా రెడ్డి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హనుమంత్ రెడ్డి, శేరిలింగంపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ ఇంచార్జి జగదీశ్వర్, టీపీసీసీ మాజీ ప్రధాన కార్యదర్శి నర్సారెడ్డి భూపతి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాల్లో భాగంగా సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కార్యాలయ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు తెలిపారు. సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని ప్రజాప్రతినిధులు,మాజీ ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై ముఖ్యమంత్రి పర్యటనను విజయవంతం చేయాలని ఈ సందర్భంగా ఆయన పిలుపునిచ్చారు.



## ప్రజలు ప్లాస్టిక్ కవర్లను వాడటం పూర్తిగా నిషేధించాలి

### నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి

**గండిపేట :**

హైదరాబాద్ మిర్రర్ పర్యావరణాన్ని పరిరక్షించేందుకు ప్లాస్టిక్ వాడకాన్ని పూర్తిగా నిషేధించాలని నార్సింగి మాజీ కౌన్సిలర్ ఉషారాణి అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా శుక్రవారం మార్కెట్‌లో ప్లాస్టిక్ వాడకంపై వ్యాపారస్తులకు ఆమె అవగాహన కల్పించారు. పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ కవర్లను వాడవద్దని అన్నారు. ప్లాస్టిక్ కవర్ల వాడకంతో పర్యావరణానికి హాని కలుగుతుందన్నారు. ప్లాస్టిక్ నియంత్రణ ప్రతి ఒక్కరి బాధ్యత అన్నారు. వ్యాపారస్తులకు గుడ్డ సంచులు జ్యూట్ బ్యాగులు కాకితపు సంచులు ఉపయోగించాలని అన్నారు.



## బాధిత కుటుంబానికి ఆర్థిక సాయం

**మంగపేట,జూన్05,హైదరాబాద్ మిర్రర్**

మండలంలోని అక్కినేపల్లి మల్లారం గ్రామంలో ఇటీవల అనారోగ్య సమస్యలతో కణితి అశోక్ అనే యువకుడు మరణించగా శుక్రవారం బాధిత కుటుంబ సభ్యులను శ్రీ రామకృష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్,బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకులు బాడీష నాగ రమేష్ పరామర్శించారు. మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. అనంతరం వారికీ కొంత నగదు ,బియ్యం ఆర్థిక సహాయంగా అందజేశారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ జిల్లా మహిళా నాయకురాలు కొమరం ధనలక్ష్మి, అక్కినేపల్లి గ్రామ మాజీ అధ్యక్షులు రూప భద్రయ్య, కొత్త మల్లూరు గ్రామం మాజీ అధ్యక్షులు మునిగల సాంబుల్, కత్తి గూడ మాజీ అధ్యక్షులు సుదర్శన్, బ్రాహ్మణపల్లి మాజీ అధ్యక్షులు పండ శ్రీను, నిమ్మగూడెం గ్రామ మాజీ అధ్యక్షులు పుల్లారావు, మంచాల నాగేంద్ర, ఇందార రమేష్, సంతోష్, బన్ను, మునిగల మహేష్, గ్రామస్తులు కణితి సీత్తయ్య, ముత్తయ్య,వీరాస్వామి, నిర్మల, వెంకటేశ్వర్లు,సోషల్ మీడియా వారియర్ మునిగేల నరేష్ పాల్గొన్నారు



# మొక్కలు నాటుదాం... పర్యావరణాన్ని కాపాడుదాం..!

- ప్రకృతిని కాపాడటం మనందరి బాధ్యత
- కొయ్యలగూడెం సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్

**చౌటుప్పల్,జూన్ 5, హైదరాబాద్ మిర్రర్ :**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యతగా మొక్కలు నాటుదాం.. పర్యావరణాన్ని కాపాడుదాం అని కొయ్యలగూడెం గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ అన్నారు.చౌటుప్పల్ మండలం,కొయ్యలగూడెం గ్రామంలో శుక్రవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా అమ్మ పేరుతో ఒక్క మొక్క నాటే కార్యక్రమంను గ్రామ సర్పంచ్ కైరం కొండ స్వప్న అశోక్ ఆధ్వర్యంలో నిర్వహించారు. గ్రామ సర్పంచ్ కైరంకొండ స్వప్న అశోక్ తమ చేతుల మీద గ్రామంలో మొక్కలు నాటారు. ఆ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పర్యావరణం పై అవగాహన పెంచడానికి, పర్యావరణ పరిరక్షణ కోసం కార్యాచరణను సమీకరించడానికి ప్రతి సంవత్సరం జూన్ 5న ప్రపంచవ్యాప్తంగా పర్యావరణ దినోత్సవాన్ని జరుపుకుంటామని గుర్తు చేశారు. ప్రజలు పర్యావరణాన్ని కాపాడడం కోసం ప్రతి ఒక్కరు మొక్కలు నాటి వాటిని సంరక్షించాలని కోరారు.ఈ కార్యక్రమంలో సెక్రటరీ జ్యోతి, పిల్లలమర్రి సుజాత,మాదూరి నగేష్ ,రచ్చ ఉపేందర్,పిష్క సంజీవ కుమార్,గడ్డం అశోక్, సాయి మురళి, నర్సింహా, సర్వయ్య, శ్రవణ్, గౌతమ్ ప్రసాద్, పావని,సునీత, వరలక్ష్మి, రాజు, శ్రీనివాస్,మల్లయ్య, పల్లవి, తదితరులు పాల్గొన్నారు.



# పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత - శ్రీరాములు అందెల

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**

మహేశ్వరం నియోజకవర్గం గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని మీర్ పేట్ డివిజన్ లో గల మంత్రాల చెరువు వద్ద ప్రపంచ పర్యావరణ దినోత్సవంసందర్భంగా డివిజన్ బిజెపి అధ్యక్షుడు తులసి ముకేశ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో నిర్వహించినటువంటి స్వచ్ఛ భారత్ మరియు ఏక్ పెడ్ మా కే నామ్ అనే కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బిజెపి రాష్ట్ర కార్యదర్శి బద్దం మహిపాల్ రెడ్డి, మహేశ్వరం నియోజకవర్గం బిజెపి ఇంచార్జ్ అందెల శ్రీరాములు హాజరై మొదటగా స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం చెట్ల మొక్కలను నాటారు. ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పెరుగుతున్న కాలుష్యం, వాతావరణ మార్పులు మరియు పచ్చదనం తగ్గిపోతున్న నేపథ్యంలో ప్రతి ఒక్కరూ కనీసం ఒక మొక్కను నాటి దానిని సంరక్షించాలని పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఇచ్చిన ఏక్ పెడ్ మా కే నామ్ పిలుపు దేశవ్యాప్తంగా ప్రజల్లో పర్యావరణ చైతన్యాన్ని పెంపొందిస్తోందని పేర్కొన్నారు. అలాగే స్వచ్ఛ భారత్ కార్యక్రమం ద్వారా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం, పర్యావరణాన్ని కాపాడడం సాధ్యమవుతుందని తెలిపారు. భవిష్యత్ తరాలకు స్వచ్ఛమైన, హరితమైన వాతావరణాన్ని అందించాలంటే ప్రతి ఒక్కరూ చెట్ల పెంపకం, పరిశుభ్రత కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి దేవేందర్ రెడ్డి, బిజెపి రాష్ట్ర నాయకులు కొలన్ శంకర్ రెడ్డి, శ్రీనివాస్ గుప్తా, జిల్లా కార్యదర్శులు నీలా రవి నాయక్, విజయలక్ష్మి రాజు, జిల్లా మీడియా కన్వీనర్ సాద మల్లారెడ్డి, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, డివిజన్ అధ్యక్షులు, పదాధికారులు, మాజీ కార్పొరేటర్లు మరియు వివిధ మోర్చాల నాయకులు పాల్గొన్నారు.



# రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించిన రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి

పర్యావరణ పరిరక్షణ పరిశుభ్రతలో సింగరేణి ఆసుపత్రికి విశిష్ట గుర్తింపు

**రామకృష్ణాపూర్,జూన్ 5:హైదరాబాద్ మిర్రర్**

ప్రపంచ పర్యావరణ దినోత్సవం2026 సందర్భంగా తెలంగాణ కాలుష్య నియంత్రణ మండలి ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అవార్డుల ప్రదానోత్సవంలో సింగరేణి రామకృష్ణాపూర్ ఏరియా ఆసుపత్రి మరో అరుదైన ఘనతను తన ఖాతాలో వేసుకుంది.ప్రభుత్వ రంగ ఆసుపత్రుల విభాగంలో ఆరోగ్య సేవలు,పరిశుభ్రత, పర్యావరణహిత చర్యల అమలులో విశిష్ట ప్రతిభ కనబరిచి రాష్ట్ర స్థాయిలో ప్రథమ స్థానం సాధించి ప్రతిష్టాత్మక పురస్కారాన్ని అందుకుంది. ఆసుపత్రిలో హెల్త్‌కేర్ సేవల మెరుగుదలతో పాటు పర్యావరణ పరిరక్షణ,పరిశుభ్రత నిర్వహణ,హరితహారం కార్యక్రమాలు,వ్యర్థాల శాస్త్రీయ నిర్వహణ,ప్లాస్టిక్ నియంత్రణ, ఆసుపత్రి పరిసరాల సుందరీకరణ,పర్యావరణహిత విధానాల అమలులో చూపిన ఉత్తమ పనితీరుకు గుర్తింపుగా ఈ అవార్డు లభించింది.ఈ సందర్భంగా డిప్యూటీ చీఫ్ మెడికల్ ఆఫీసర్ (అడ్మిన్)మధు కుమార్ మాట్లాడుతూ..ఆసుపత్రి వైద్యులు,నర్సింగ్ సిబ్బంది, పారామెడికల్ సిబ్బంది,ఇతర ఉద్యోగులందరి కృషి తోనే అవార్డు సాధించడం సాధ్యమైనదని అన్నారు సిబ్బంది సమిష్టి కృషి,అంకితభావం,సేవా తత్వం వల్లే ఈ ఘనత సాధ్యమైందని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా పర్యావరణ పరిరక్షణకు అత్యంత ప్రాధాన్యత ఇస్తూ,ప్రజలకు మరింత నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు కట్టుబడి ఉంటామని అధికారులు తెలిపారు.ఈ విజయానికి సహకరించిన ప్రతి ఉద్యోగి, అధికారి,ఆసుపత్రి అభివృద్ధికి తోడ్పడిన ప్రతి ఒక్కరికీ ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.




# సంస్థాన్ నారాయణపురం డెవలప్మెంట్ కమిటీ మీటింగ్ కుమునుగోడుశాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి నిఆహ్వానించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి

**సంస్థాన్ నారాయణపురం, జూన్ 05(హైదరాబాద్ మిర్రర్):**




యాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో సంస్థాన్ నారాయణపురం డెవలప్మెంట్ కమిటీ, సర్పంచ్, పాలకవర్గం ఆధ్వర్యంలో 07-06-2026 రోజున ఉదయం 9.00 గంటలకు మండల కేంద్రంలోని శ్రీ వెంకటేశ్వర ఫంక్షన్ హాల్ లో డెవలప్మెంట్ కమిటీ మీటింగ్ ఏర్పాటు చేశారు. ఈ డెవలప్మెంట్ కమిటీ మీటింగ్ కు మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ని ప్రత్యేక ఆహ్వానితులుగా ఆహ్వానించిన సర్పంచ్ ఉప్పల విజయలక్ష్మి లింగస్వామి . ఈ యొక్క కార్యక్రమాన్ని గ్రామ ప్రజలు, గ్రామ పెద్దలు, పుర ప్రముఖులు పాల్గొని విజయవంతం చెయ్యాలని కోరారు.



# మలేషియా లో కేటీఆర్ కు స్వాగతం పలికిన తుంగతుర్తి మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్

**ఉమ్మడి నల్గొండ, జూన్ 05(హైదరాబాద్ మిర్రర్):**

మలేషియా తెలంగాణ అసోసియేషన్, బీఆర్ఎస్ మలేషియా సంయుక్త ఆధ్వర్యంలో జూన్ 6న కౌలాలంపూర్ లో జరిగే తెలంగాణ ఆవిర్భావ దినోత్సవ వేడుకలకు ముఖ్య అతిథిగా బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొనేందుకు కుటుంబ సభ్యులతో కలిసి మలేషియా కౌలాలంపూర్ కి చేరుకున్న కేటీర్ కి స్వాగతం పలికిన తుంగతుర్తి మాజీ శాసనసభ్యులు డా.గాదరి కిశోర్ కుమార్ , ఎన్నైటిఏ అధ్యక్షుడు ఎస్.తిరుపతి , మహిళా అధ్యక్షులు కిరణ్మయి , బిఆర్ఎస్ మలేషియా అధ్యక్షులు మారుతి , ఎన్నైటిఏ,బిఆర్ఎస్ సభ్యులు మన్సూర్, సంతోష్, సందీప్, జ్యోతి, మౌనిక, సుప్రియ, శశి, శివ తదితరులు స్వాగతం పలికారు.






# బైక్ అదుపు తప్పి వ్యక్తి మృతి

**మంగపేట, జూన్05,హైదరాబాద్ మిర్రర్**



బైకు అదుపు తప్పి వ్యక్తి మృతి చెందిన ఘటన మండలంలోని వాడగూడెం వద్ద చోటు చేసుకుంది.ఘటనకు సంబంధించి ఎస్సై సూరి తెలిపిన వివరాల ప్రకారం గురువారం రాత్రి 9.30 గంటల సమయంలో కత్తిగూడెం ఇసుక ర్యాంపులో పనిచేస్తున్న అబ్బాయిగూడెం గ్రామానికి చెందిన కోరేం అరుణ్, 23 సం. లు, అనే వ్యక్తి పని నుండీ ఇంటికి వెళ్తున్న క్రమంలో వాడగూడెం గ్రామ మూలమాలువు వద్దకు వచ్చే సరికి,తన బైక్ ని అదుపుచేయలేక పోవడం వల్ల బైక్ అదుపుతప్పి పొలాల్లోకి దూసుకెళ్లడంతో తల బైక్ హ్యాండిల్ కు బలంగా గుద్దుకోవడంతో తలకు బలమైన గాయం అయి అధిక రక్త స్రవం జరిగి మరణించినట్లు తెలిపారు. సంఘటనను ఎవరు గమనించక పోవడంతో శుక్రవారం ఉదయం చుసిన వారు సమాచారం ఇవ్వగా మృతుడి తండ్రి కోరేం నారాయణ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్నట్లు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై సూరి మాట్లాడుతూ ప్రయాణం చేసేటప్పుడు తప్పని సరిగా హెల్మెట్ ధరించాలని, అధిక వేగంతో వాహనాలు నడుప రాదని, ప్రాణం అన్నింటికన్నా విలువైంది కాబట్టి ప్రజలందరూ రోడ్డు భద్రతా ప్రమానాలు తప్పని సరిగా పాటించాలని మండల ప్రజలను పోలీస్ శాఖ తరుపున విజ్ఞప్తి చేస్తున్నామన్నారు.

# అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో బిజెపి శ్రేణులు

**బాలాపూర్(హైదరాబాద్ మిర్రర్)**

పర్యావరణ పరిరక్షణకై భారత ప్రభుత్వం ప్రారంభించిన అమ్మ పేరిట ఒక మొక్క కార్యక్రమంలో భాగంగా మీర్ పేట్ డివిజన్ లో బిజెపి శ్రేణులు మంత్రాల చెరువు ప్రాంతంలో చెట్లు నాటే కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు జిల్లా నాయకులు, స్థానిక నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొనడం జరిగింది.



# పెంచిన భూమి విలువ పెంపును వెంటనే తగ్గించాలి

**బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)**



రాష్ట్ర ప్రభుత్వం భూమి విలువను భారీ ఎత్తున పెంచడం అంటే సామాన్యుడిపై భారీ ఆర్థిక భారం మోపడమేనని ఈ పెంపు నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకొని పెంచిన భూమి విలువ పెంపును తగ్గించాలని డిమాండ్ చేసిన రామిడి సూరకర్ణ రెడ్డి, ఇప్పటికే భూముల ధరలు భారీగా పెరగడంతో సామాన్యుడి సొంతంటి కలకు దూరం అవుతున్నాడని, మూలిగే నక్క పై తాటికాయ పడ్డట్టు రిజిస్ట్రేషన్ విలువలు పెంపుతో భూముల ధర పెంపుతో సామాన్యుడు సొంతింటి కలను వదులుకోవాల్సిందేనని, అంతే కాకుండా ఈ పెంపుతో రియల్ ఎస్టేట్ పై అదనపు భారం పడడంతో భారీగా రేట్లు పెరుగుతాయని తెలుపుతూ, ఇప్పటికైనా సామాన్యుడికి సొంతింటి కల నెరవేరాలంటే రిజిస్ట్రేషన్ భారాన్ని పెద్ద ఎత్తున తగ్గించాలని సుర కర్ణ రెడ్డి తెలిపారు.

# వేములవాడ మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రానికి విరాళం

## రూ.1.50 లక్షలు అందజేసిన మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్

## సామాజిక సేవకు మరో నిదర్శనం భక్తి, సేవా భావంతో ముందుకొచ్చిన తూము శ్రావణ్ కుమార్

కూకట్ పల్లి, జూన్ 05 (హైదరాబాద్ మిర్రర్) :

దక్షిణ కాశీగా పేరుగాంచిన పవిత్ర పుణ్యక్షేత్రం వేములవాడలోని శ్రీ రాజరాజేశ్వర స్వామి సన్నిధిలో మున్నూరు కాపు సంఘం ఆధ్వర్యంలో నిర్మాణం చేపడుతున్న మున్నూరు కాపు నిత్యాన్నదాన సత్రం కోసం మూసాపేట్ మాజీ కార్పొరేటర్ తూము శ్రావణ్ కుమార్ ఉదారంగా రూ.1,50,000/- విరాళం అందజేశారు. ఆధ్యాత్మిక సేవా కార్యక్రమాలకు ఎల్లప్పుడూ అండగా నిలుస్తూ, సమాజ సేవ పట్ల తన నిబద్ధతను చాటుకుంటున్న తూము శ్రావణ్ కుమార్ ఈ విరాళాన్ని అందజేయడం పట్ల మున్నూరు కాపు సంఘం ప్రతినిధులు హర్షం వ్యక్తం చేశారు. నిత్యాన్నదాన సత్రం నిర్మాణం పూర్తయిన అనంతరం వేలాది మంది భక్తులకు ఉచిత భోజన సదుపాయం కల్పించాలనే లక్ష్యంతో ఈ మహత్తర కార్యక్రమాన్ని చేపట్టినట్లు సంఘం నాయకులు తెలిపారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు సాయిని శ్రీనివాస్, సత్రం మేనేజర్ కర్రు తిరుపతి, సంఘ నాయకుడు కచ్చకాయల దేవరాజ్, తూము శ్రావణ్ కుమార్ నివాసానికి వెళ్లి విరాళ నగదును స్వీకరించారు. అనంతరం శ్రావణ్ కుమార్ ని, వారి కుటుంబ సభ్యులను శాలువాతో ఘనంగా సత్కరించి, వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి తీర్థప్రసాదాలను అందజేశారు. సమాజ హితం, ఆధ్యాత్మిక సేవ, దాతృత్వం కలగలిపిన ఈ విరాళం ఇతరులకు కూడా ఆదర్శంగా నిలుస్తుందని సంఘం నాయకులు పేర్కొన్నారు. భక్తుల సౌకర్యార్థం నిర్మితమవుతున్న నిత్యాన్నదాన సత్రానికి సమాజంలోని దాతలు, సేవాభావం కలిగిన వ్యక్తులు తమ వంతు సహకారం అందించాలని



వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా సంఘం ప్రతినిధులు మాట్లాడుతూ "వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి వారి అనుగ్రహం తూము శ్రావణ్ కుమార్, వారి కుటుంబ సభ్యులపై ఎల్లప్పుడూ ఉండాలని, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా ప్రార్థిస్తున్నాం" అని తెలిపారు. భక్తి సేవ దాతృత్వానికి ప్రతీకగా నిలిచిన తూము శ్రావణ్ కుమార్ కి మున్నూరు కాపు సంఘం కృతజ్ఞతలు తెలియజేసింది.

## ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులకు అర్హులైన ప్రతి ఒక్కరు ధరఖాస్తులు చేసుకోవాలి

### రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్

గండిపేట : హైదరాబాద్ మిర్రర్



ప్రీప్రైమ మరీ తరగతుల కోసం ప్రీప్రమరీ స్కూల్ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాలు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు రాజేంద్రనగర్ మండల విద్యాధికారి శంకర్‌రాథోడ్ తెలిపారు. గండిపేట్ మండల పర్శ్యిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో కొత్తగా మంజూరైన ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు ప్రభుత్వం నిర్ధేశించిన అర్హతలు కలిగి ఉండాలని, ధరఖాస్తులను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా లేదా మండల విద్యాశాఖ కార్యాలయంలో నేరుగా నిర్ణీత గడువులోపు సమర్పించాలని సూచించారు. ధరఖాస్తులతో పాటు విద్యార్థతలు, వయస్సు, నివాస ధవీకరణ పత్రాలు, ఇతర అవసరమైన ధ్రువపత్రాలను జతపరచాలని తెలిపారు. ప్రీ ప్రైమ మరీ స్కూల్ ఇన్‌స్ట్రక్టర పోలీసులకు ఇంటర్ మీడియట్ అర్హత కలిగి ఉండాలన్నారు. ప్రీప్రైమ మరీ టీచర్ ట్రైమ నింగ్ లేదా డి.ఈడి వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. అలాగే ఆయా పోస్టులకు స్థానిక మహిళా అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆయా పోస్టులకు 7వ తరగతి పాస్ అయి స్థానిక అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ధరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, మెరిట్ జాబితా తయారీ, ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించనున్నట్లు వివరించారు. అర్హులైన 1844 సంవత్సరాల వయస్సుగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ప్రీప్రమరీ స్కూల్ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల పోస్టుల ధరఖాస్తులు చేసుకోవాలి

### గండిపేట మండల విద్యాధికారి కే.వెంకటేశం

గండిపేట : హైదరాబాద్ మిర్రర్




ప్రీప్రైమ మరీ తరగతుల కోసం ప్రీప్రమరీ స్కూల్ ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాలు పోస్టుల భర్తీకి అర్హులైన అభ్యర్థుల నుంచి ధరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు గండిపేట మండల విద్యాధికారి కే.వెంకటేశం ఒక ప్రకటనలో తెలిపారు. గండిపేట్ మండల పరిధిలోని ప్రభుత్వ ప్రాథమిక, ప్రాథమికోన్నత పాఠశాలల్లో కొత్తగా మంజూరైన ఎంపీపీఎస్ పుప్పాలగూడ, ఎంపీపీఎస్ బండ్లగూడ, ఎంపీ యుపిఎస్ బండ్లగూడ, ఎంపీపీఎస్ మంచిరేవుల, ఎంపీ యుపిఎస్ ఖానాపూర్‌లలో ఇన్‌స్ట్రక్టర్లు, ఆయాల పోస్టులను భర్తీ చేయనున్నారు. అభ్యర్థులు ప్రభుత్వం నిర్ధేశించిన అర్హతలు కలిగి ఉండాలని, ధరఖాస్తులను సంబంధిత పాఠశాల ప్రధానోపాధ్యాయుల ద్వారా లేదా మండల విద్యాశాఖ కార్యాలయంలో నేరుగా నిర్ణీత గడువులోపు సమర్పించాలని సూచించారు. ధరఖాస్తులతో పాటు విద్యార్థతలు, వయస్సు, నివాస ధవీకరణ పత్రాలు, ఇతర అవసరమైన ధ్రువపత్రాలను జతపరచాలని తెలిపారు. ప్రీ ప్రైమ మరీ స్కూల్ ఇన్‌స్ట్రక్టర పోలీసులకు ఇంటర్ మీడియట్ అర్హత కలిగి ఉండాలన్నారు. ప్రీప్రైమ మరీ టీచర్ ట్రైమ నింగ్ లేదా డి.ఈడి వారికి ప్రాధాన్యత ఇవ్వబడుతుందని పేర్కొన్నారు. అలాగే ఆయా పోస్టులకు స్థానిక మహిళా అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. ఆయా పోస్టులకు 7వ తరగతి పాస్ అయి స్థానిక అభ్యర్థులు ధరఖాస్తు చేసుకోవచ్చునన్నారు. ధరఖాస్తుల స్వీకరణ, పరిశీలన, మెరిట్ జాబితా తయారీ, ఎంపిక ప్రక్రియను ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం పారదర్శకంగా నిర్వహించనున్నట్లు వివరించారు. అర్హులైన 1844 సంవత్సరాల వయస్సుగల అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఈ నెల 10వ తేదీ ధరఖాస్తుకు చివరి తేదీ అని తెలిపారు.

## ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మొక్కలు నాటిన ది సిటిజెన్ కౌన్సిల్

గండిపేట : హైదరాబాద్ మిర్రర్

ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని ది సిటిజెన్ కౌన్సిల్ ఆధ్వర్యంలో వెంకటేశ్వర కాలనీ నుండి వైయస్సార్ కాలనీకి వెళ్లే 60 ఫీట్ రోడ్డులో మొక్కలు నాటే కార్యక్రమం సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ అడిషనల్ కమిషనర్ వి.ఎల్. సుభద్రా దేవి ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటి కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి కాలనీలో ఉన్న ఓపెన్ స్పేస్‌లు, పార్కుల స్థలాల్లో విస్తృతంగా మొక్కలు నాటి వాటిని అభివృద్ధి చేసే దిశగా చర్యలు తీసుకుంటామని స్థానికులకు తెలిపారు. పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడి బాధ్యత అని పేర్కొంటూ, పరిసరాలను పరిశుభ్రంగా ఉంచేందుకు ప్రజలు ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని సూచించారు. మొక్కలను నాటడమే కాకుండా వాటిని సంరక్షించడం కూడా ఎంతో ముఖ్యమని ఆమె అన్నారు. ఈ సందర్భంగా ది సిటిజెన్ కౌన్సిల్ ప్రతినిధులు మాట్లాడుతూ, పర్యావరణ పరిరక్షణ కోసం భవిష్యత్తులో కూడా ఇలాంటి కార్యక్రమాలను నిరంతరం నిర్వహిస్తామని తెలిపారు. మొక్కలు నాటడం ద్వారా పచ్చదనాన్ని పెంపొందించి, భావితరాలకు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని అందించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ది సిటిజెన్ కౌన్సిల్ వ్యవస్థాపకులు ధూళిపాళ సీతారాం, అధ్యక్షుడు బొమ్ము ఉపేంద్ర నాథ్ రెడ్డి, ఉపాధ్యక్షుడు అందె లక్ష్మణరావు, జనరల్ సెక్రటరీ షేక్ ఆరిఫ్, ఈసీ సభ్యులు, కాలనీ ప్రతినిధులు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.








## ఉచితాల మాటున ప్రజల జేబును గుల్ల చేస్తున్న సర్కారు

### భూముల ధర పెంపుతో సామాన్యుడి సొంతింటి కలకు దూరం

బాలాపూర్ (హైదరాబాద్ మిర్రర్)

అధికారం కోసం ప్రజలు కోరని, అడగని ఉచిత పథకాలు ప్రకటించి ఎన్నికల అనంతరం అధికారంలోకి వచ్చి ఉచిత పథకాల అమలు కోసం పన్నుల పేరిట సామాన్య ప్రజల నడ్డి విరుస్తున్నారు. రాష్ట్రంలో మెజారిటీ ప్రజలు చాలీచాలని జీతాలతో ప్రభుత్వంపై ఆధారపడకుండా తమ మానన్న బతుకుతున్నారని, అంతేకాకుండా ప్రభుత్వ పాఠశాలలో నాణ్యమైన విద్య లేకపోవడంతో సామాన్య ప్రజలు తమ కోరికలను చంపుకుని తమ పిల్లలను ఆర్థిక భారం అయినా సరే ప్రైవేట్ పాఠశాలల్లో చదివిస్తున్నారని అటువంటివారు కొన్ని సంవత్సరాలు కష్టపడి వెనకేసుకున్న కొద్దిపాటి ఆదాయంతో ఎక్కడైనా కొంత స్థలం కొందామన్న కోరికలను పెరిగిన భూమి ధరలతో చాలామంది వేతన జీవులు తమ కోరికలను నెరవేర్చుకోలేకపోతున్నారని, ఎంతో ప్రయాసలకు కోర్చి కొన్ని సంవత్సరాల పాటు వెనేకేసుకున్న డబ్బుతో స్థలం కొన్నవారికి ఈ ప్రభుత్వం పెంచిన రిజిస్ట్రేషన్ చార్జీలతో భయపడుతున్నారు. ఇప్పటికైనా రాజకీయ పార్టీల నాయకులు ప్రజలు కోరుకున్న విషయాలపై శ్రద్ధ పెట్టి ప్రజల జీవన ప్రమాణాలు మెరుగయ్యే విధంగా తమ ప్రణాళికలను రూపొందించుకోవాలని, అలా కాకుండా అధికారమే పరమావధిగా ఉచిత పథకాలు ప్రకటించి ఆ పథకాల అమలు కోసం ప్రజలపై మోయలేని అదనపు భారాల మోపితే అధికారంలోకి వచ్చిన ప్రభుత్వాలను భావితరాలు క్షమించమని గుర్తేరగాలి.

## పెండింగ్ పనులు, రోడ్డు పనులు పూర్తి చేయాలని డిఈతో సమావేశమైన కాంగ్రెస్ నాయకులు

గండిపేట : హైదరాబాద్ మిర్రర్

పెండింగ్ పనులతో పాటు అభివృద్ధి పనులను పూర్తి చేయాలని బండ్లగూడ జాగిర్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పూలపల్లి కృష్ణారెడ్డి కోరారు. శుక్రవారం డిఈ యాదయ్యతో సమీక్షా సమావేశాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జీహెచ్ఎంసీ పరిధిలోని రాజేంద్రనగర్ సర్కిల్ 123 డివిజన్ హైదర్షాకోట్ మెయిన్ రోడ్డు పర్మాయిషి హోటల్ నుంచి గవర్నమెంట్ స్కూల్ వరకు, జైల్యాండ్ స్కూల్ నుంచి బైరాగిగూడ ప్రభుత్వ స్కూల్ వరకు రోడ్డు వేయాలని కోరారు. వెంకటేశ్వర కాలనీ, సుబ్రహ్మణ్యం కాలనీ, బైరాగిగూడ విలేజ్ వివిధ కాలనీలలో పెండింగ్ పనులను డ్రైనేజీ లీకేజీలకు మరమ్మత్తులు చేయాలన్నారు. ఈ సమావేశంలో అధ్యక్షుడు ఏ బ్లాక్ అధ్యక్షులు దప్పు నవీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్‌కుమార్, కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్య పుస్తకాలను పంపిణీ చేసిన

### గండిపేట మండల విద్యాధికారి కే.వెంకటేశం

గండిపేట్ : హైదరాబాద్ మిర్రర్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి పెద్దపీఠ వేస్తుందని గండిపేట మండల విద్యాధికారి కే.వెంకటేశం తెలిపారు. గండిపేట మండలం కిస్మత్‌పూర్‌లోని విద్యా వనరుల కేంద్రంలో పాఠ్య పుస్తకాల పంపిణీ కార్యక్రమాన్ని శుక్రవారం ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన చేతుల మీదుగా తదితర ప్రభుత్వ పాఠశాలలకు పాఠ్యపుస్తకాలను పంపిణీ చేశారు.





# వట్టే జానయ్య యాదవ్ అరెస్టును ఖండించిన రమేష్ యాదవ్

**సంగారెడ్డి, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 05:**




తెలంగాణ రాజ్యాధికార పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వట్టే జానయ్య యాదవ్ అరెస్టును పార్టీ రాష్ట్ర కార్యదర్శి రమేష్ యాదవ్ తీవ్రంగా ఖండించారు. ప్రజాస్వామ్య పద్ధతిలో ధర్నా నిర్వహిస్తూ తన అభిప్రాయాన్ని వ్యక్తం చేసిన నాయకుడిని బలవంతంగా అరెస్టు చేయడం దురదృష్టకరమని ఆయన పేర్కొన్నారు.అరెస్టు అనంతరం జానయ్య యాదవ్ ఆరోగ్యం క్షీణించి ఆస్పత్రికి తరలించాల్సి రావడం ఆందోళన కలిగించే విషయమన్నారు. ఆయనకు మెరుగైన వైద్యం అందించి పూర్తి భద్రత కల్పించాల్సిన బాధ్యత రాష్ట్ర ప్రభుత్వంపై ఉందని తెలిపారు. జానయ్య యాదవ్ ఆరోగ్యానికి లేదా భద్రతకు ఏవైనా హాని జరిగితే అందుకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాల్సి ఉంటుందని హెచ్చరించారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఆయనకు న్యాయం చేయాలని, ప్రజాస్వామ్య హక్కులను గౌరవించాలని డిమాండ్ చేశారు. జానయ్య యాదవ్ త్వరగా కోలుకుని ప్రజల మధ్యకు రావాలని ఆకాంక్షించారు.

# అత్తాపూర్‌లో దారుణం..

## భార్యను కత్తితో పొడిచి హత్య చేసిన భర్త పరారీ

**గండిపేట్ : ( హైదరాబాద్ మిర్రర్ )**



రంగారెడ్డి జిల్లా అత్తాపూర్‌లో శుక్రవారం తెల్లవారు జామున దారుణ ఘటన చోటుచేసుకుంది. భార్యపై అనుమానంతో ఓ భర్త కత్తితో దాడి చేయగా, తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందింది. పోలీసుల వివరాల ప్రకారం, అత్తాపూర్ పరిధిలోని తేజస్వి నగర్ కాలనీలో తెల్లవారుజామున 3 నుంచి 4 గంటల మధ్య ఈ ఘటన జరిగింది. మృతురాలు మహారాష్ట్ర రాష్ట్రంలోని నాందేడ్‌కు చెందిన కోమల (35)గా గుర్తించారు. దంపతులకు ఇద్దరు కుమారులు ఉన్నట్లు సమాచారం. కుటుంబ కలహాలు, భార్యపై అనుమానాల నేపథ్యంలో భర్త అవినాష్ ఈ ఘాతుకానికి పాల్పడినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు. సమాచారం అందుకున్న అత్తాపూర్ పోలీసులు వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని విచారణ చేపట్టారు. క్లూస్ టీం ఆధారాలను సేకరించింది. కేసు నమోదు చేసి పరారీలో ఉన్న నిందితుడు అవినాష్ కోసం గాలింపు చర్యలను ముమ్మరం చేశారు.

# రాయరవు చెరువు అభివృద్ధికి రూ.2.50 కోట్ల నిధులు

## ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి కృషితో పరిపాలనా అనుమతి

**నర్సాపూర్, హైదరాబాద్ మిర్రర్ ప్రతినిధి జూన్ 05:**



నర్సాపూర్ పట్టణంలోని రాయరవు చెరువు అభివృద్ధి, సుందరీకరణ పనుల కోసం రాష్ట్ర ప్రభుత్వం రూ. 2.50 కోట్ల పరిపాలనా అనుమతి మంజూరు చేసింది. ఈ నిధుల మంజూరులో స్థానిక ఎమ్మెల్యే శ్రీమతి వాకిటి సునీత లక్ష్మారెడ్డి కీలక పాత్ర పోషించినట్లు పేర్కొన్నారు. రెండు కొండల మధ్య, అటవీ వాతావరణంలో ఉన్న రాయరవు చెరువు సహజసిద్ధమైన అందాలతో పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చెందేందుకు అనుకూలంగా ఉందన్నారు. ఈ నేపథ్యంలో చెరువును పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రత్యేక కృషి చేసినట్లు తెలిపారు. ఈ ప్రాజెక్టు ద్వారా చెరువు సుందరీకరణతో పాటు బోటింగ్ వంటి పర్యాటక సదుపాయాలు కల్పించనున్నారు. దీంతో నర్సాపూర్ పట్టణ అభివృద్ధికి ఊతం లభించడంతో పాటు పర్యాటక రంగం విస్తరించి స్థానిక యువతకు ఉపాధి అవకాశాలు పెరిగే అవకాశం ఉందని పేర్కొన్నారు.ఈ అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన రాష్ట్ర ప్రభుత్వానికి ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి ధన్యవాదాలు తెలిపారు.

# ప్రజలు మొక్కలను నాటి సంరక్షించాలి

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం ఇంచార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి





**గండిపేట్ : హైదరాబాద్ మిర్రర్**

ప్రకృతిని రక్షిస్తే... ఆ ప్రకృతి మనల్ని రక్షిస్తుందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, నియోజకవర్గం ఇంచార్జీ తోకల శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. కాటేదాన్ డివిజన్ బృందావన్ కాలనీలో భారతీయ జనతా పార్టీ డివిజన్ అధ్యక్షుడు గోద పాండుయాదవ్ ఆద్వర్యంలో స్వచ్ఛ భారత్, ప్రపంచ పర్యావరణ దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి తోకల శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హజరై మొక్కలను నాటి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు బాధ్యతగా మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఒక ప్రజా ఉద్యమంగా ముందుకు తీసుకెళ్లాలని ఆయన పిలుపునిచ్చారు. ప్రధానమంత్రి నరేంద్రమోడీ ప్రారంభించిన ఈ ఉద్యమం, తమ తల్లిని గౌరవించటానికి ఒక మొక్కను నాటమని పైరులను ప్రోత్సహిస్తుందన్నారు. ప్రకతిని కూడా మన తల్లిని చూసుకున్నంత ప్రేమ, శ్రద్ధతో చూసుకోవాలని ఈ భావన ప్రోత్సహిస్తుందన్నారు. ప్రతి ఒక్కరు ఈ కార్యక్రమంలో పాల్గొని బాధ్యతగా మొక్కలు నాటాలనాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రావుల భాస్కర్, సంతుగౌడ్, బొమ్మ రాజు నర్సింహ్మా, శ్రీకాంత్‌రెడ్డి, ఐటీ ఇంచార్జ్ చేయడం వెంకటరమణ గుప్తా , రమేష్‌రెడ్డి, శేఖర్, మజార్, కిరణ్,రాజు స్వామి, రామారావు, శంకర్‌రెడ్డి, సానిటేషన్ సూపర్‌వైజర్, సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.

# ప్రజల నీటి కష్టాలను తీర్చేందుకు కృషి

## - రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్

## - కిస్మత్‌పూర్‌లో రూ.48 లక్షలతో నూతన మంచినీటి పైపులైన్ పనులకు శంకుస్థాపన





**గండిపేట : హైదరాబాద్ మిర్రర్**

ప్రజల మంచినీటి ఇబ్బందులను తొలగించేందుకు నూతన మంచినీటి పైపులైన్ వ్యవస్థను నిర్మిస్తున్నట్లు రాజేంద్రనగర్ నియోజకవర్గ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ అన్నారు. కిస్మత్‌పూర్ సెక్షన్ పరిధిలోని శివాలయ టెంపుల్ నుంచి హిమగిరినగర్ రోడ్ నెంబర్ 7 వరకు త్రాగునీటి సరఫరాను మెరుగుపరిచేందుకు హైదరాబాద్ మెట్రోపాలిటన్ వాటర్ సపెఎల అండ్ సివరేజ్ బోర్డు ఆధ్వర్యంలో రూ.48 లక్షలతో చేపట్టనున్న నూతన పైప్‌లైన్ పనులకు శుక్రవారం రాజేంద్రనగర్ ఎమ్మెల్యే టి.ప్రకాష్‌గౌడ్ ముఖ్యఅతిథిగా హజరై శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 200 ఎంఎం డయా వైప్‌లైన్ పనులు ప్రారంభించడంతో ఇక నుంచి ఈ ప్రాంతంలో ప్రజలకు మంచినీటి సమస్య తీరనుందని తెలిపారు. ఈ పనులు పూర్తి కావడంతో ప్రాంతంలోని తాగునీటి సమస్యకు ఘననీయమైన ఉపశమనం లభిస్తుందని అన్నారు. పైపులైన్ ఏర్పాటు ఏర్పాటు ద్వారా పరిసర కాలనీలోని ప్రజలకు నిరంరతం నాణ్యమైన నీరూ అందుబాటులోకి వస్తుందని తెలిపారు. ప్రజలకు నాణ్యమైన నీటిని అందించడమే ప్రభుత్వ ధ్యేయమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జలమండలి జీఎం లక్ష్మి, డీజీఎం జవహర్ ఆలీ, బండ్లగూడ జాగిర్ అధ్యక్షులు కృష్ణారెడ్డి, పిఏసిఎస్ చైర్మన్ రాందాస్‌ముదిరాజ్, మాజీ మేయర్ మహేందర్‌గౌడ్, మాజీ కార్పొరేటర్ సాగర్ గౌడ్, స్థానిక నాయకులు గోకరి సురేష్‌గౌడ్, అస్లాంబిన్ సిద్ధికి, పాపయ్య యాదవ్, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ తలారి ప్రేమ్ కుమార్, ఏ బ్లాక్ అధ్యక్షులు డప్పు నవీన్ కుమార్, బీసీ సెల్ అధ్యక్షులు అంకం శ్రీనివాస్ నేత, బోగల శ్రీనివాస్, అమీన్, ఖాజాపాషా, నదీమ్, కార్యకర్తలు కాలనీవాసులు తదతరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ నిర్లక్ష్యంతో ప్రమాదంలో జలహక్కులు

## సిఎం రేవంత్‌కు హరీష్ రావు బహిరంగ లేఖ

**హైదరాబాద్,జూన్5హైదరాబాద్ మిర్రర్**

కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల తెలంగాణ జల హక్కులు తీవ్ర ప్రమాదంలో పడ్డాయని మాజీ మంత్రి,బిఆర్ఎస్ సిద్దిపేట ఎమ్మెల్యే హరీశ్ రావు ఆరోపించారు. ఎత్తిపోతల పంపుల నిర్వహణ విషయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఇచ్చిన హెచ్చరికలను ప్రభుత్వం పట్టించుకోలేదని విమర్శించారు. దీంతో పంపులు దెబ్బతిని, కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణలో వైఫల్యం చోటుచేసుకుందని తెలిపారు. ఈ మేరకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి హరీశ్ రావు బహిరంగ లేఖ రాశారు. తెలంగాణ జల హక్కులను కాపాడటంలో కాంగ్రెస్ ప్రభుత్వం దారుణంగా విఫలమైందని ఆరోపించారు. కృష్ణా జలాల వినియోగంలో తెలంగాణ చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయిందన్నారు. ఆంధ్రప్రదేశ్ 74 శాతం వినియోగిస్తుంటే.. తెలంగాణ 25 శాతానికి పరిమితమైందని లేఖలో తెలిపారు. రైతులు, తాగునీటి అవసరాలు, పరిశ్రమల భవిష్యత్తును కాంగ్రెస్ ప్రమాదంలో పడేసిందని మాజీ మంత్రి విమర్శించారు. సోలార్ ఆధారిత విద్యుత్ విధానాలు సాగునీటి రంగానికి ముప్పుగా మారాయని లేఖలో స్పష్టం చేశారు. అందుకే రైతు డిస్కం ప్రతిపాదనను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలన్నారు. కాళేశ్వరం, దేవాదుల ప్రాజెక్టుల నిర్వహణకు తగిన నిధులు కేటాయించాలని అన్నారు. తెలంగాణ భవిష్యత్తును ప్రశ్నార్థకం చేయకుండా జల హక్కులను సమర్థంగా కాపాడాలని హరీశ్ రావు లేఖలో పేర్కొన్నారు.

# దూత వెబ్ సీరిస్‌కు నిర్మాతగా నాగచైతన్య



'దూత' వెబ్‌సిరీస్‌తో తొలి ప్రయత్నంలోనే విజయాన్ని అందుకున్నారు నటుడు నాగచైతన్య. ఇప్పుడు ఈ హిట్ సిరీస్‌కు సీక్వెల్ సిద్ధమవుతోంది. శుక్రవారం పూజా కార్యక్రమాలు జరగ్గా.. నాగార్జున క్లాప్ కొట్టి దీన్ని ప్రారంభించారు. ఈ సీక్వెల్‌కు నాగచైతన్య నిర్మాతగా వ్యవహరించనుండటం విశేషం. 'దూత సెకండ్ చాప్టర్‌లో నిర్మాతగా నా తొలి అడుగు' అంటూ నాగచైతన్య ఫొటోలు పంచుకున్నారు. మరోసారి మ్యాజిక్ చూడడానికి సిద్ధంగా ఉండాలని కోరారు. విక్రమ్ కె. కుమార్ దర్శకత్వంలో రూపొందిన 'దూత'.. 2023 డిసెంబరు 1న 'అమెజాన్ ప్రైమ్ వీడియో'లో విడుదలై పలు రికార్డులు సొంతం చేసుకుంది. ఈ హారర్ మిస్టరీ థ్రిల్లర్‌లో జర్నలిస్టు సాగర్ వర్మ అవధూరిగా నాగచైతన్య ఆకట్టుకున్నారు.




# జననాగన్ మూవీ రిలీజ్ వ్యవహారం

## థియేట్రికల్ ఒప్పందాలు రద్దు చేసుకున్నట్లు వార్తలు

ఈ ఏడాది ప్రారంభం నుంచి వార్తల్లో ఉన్న చిత్రం 'జననాయగన్'. తమిళనాడు ముఖ్యమంత్రి, అగ్ర కథానాయకుడు విజయ్ చివరి సినిమాగా రూపొందిన 'జననాయగన్' సెన్సార్ కారణంగా ఆగిపోయిన విషయం తెలిసిందే. తాజాగా దీనికి సంబంధించిన ఓ వార్త చర్చనీయాంశంగా మారింది. ఈ సినిమాకు సంబంధించిన థియేట్రికల్, నాన్-థియేట్రికల్ డీల్స్ విషయంలో విజయ్ ఒక సంచలన నిర్ణయం తీసుకున్నట్లు కోలీవుడ్‌లో వార్తలు వస్తున్నాయి. జనవరి 9నే 'జననాయగన్' థియేటర్లలోకి రావాల్సిఉంది. అయితే, సెన్సార్ పరమైన కొన్ని ఇబ్బందుల వల్ల చివరి నిమిషంలో వాయిదా పడింది. ఐదు నెలలు గడిచినా ఇప్పటివరకు రిలీజ్ డేట్‌పై ఎలాంటి స్పష్టత రాలేదు. ఇప్పటికే ఈ సినిమా నాన్-థియేట్రికల్ ఒప్పందాలు రద్దయినట్లు తెలుస్తోంది. దీనితోపాటు ఇప్పటివరకు జరిగిన అన్ని థియేట్రికల్ అగ్రిమెంట్లను కూడా రద్దు చేసి, డిస్ట్రిబ్యూటర్లకు అడ్వాన్స్ డబ్బులను తిరిగి ఇచ్చేయాలని విజయ్ నిర్మాతలకు సూచించినట్లు సమాచారం. దీంతో నిర్మాణసంస్థ కేవీఎన్ ప్రొడక్షన్స్ మీటింగ్ ఏర్పాటుచేసినట్లు తెలుస్తోంది. సినిమా విడుదల తేదీ ఖరారైన తర్వాత సొంతంగా రిలీజ్ చేసుకోవాలని విజయ్ సలహా ఇచ్చారట. హెచ్.వినోద్ దర్శకత్వంలో సామాజిక కథాంశంతో రూపొందిన చిత్రం 'జన నాయగన్'. ఈ పొలిటికల్ డ్రామాను కేవీఎన్ ప్రొడక్షన్స్ నిర్మించింది. ఇందులో విజయ్‌కు జోడీగా పూజా హెగ్డే నటించారు.

# పెద్దిలో జాన్వీ పాత్రపై విమర్శలు

## సరైన ప్రాధాన్యం లేదంటూ సోషల మీడియా పోస్ట్

## జాన్వీ లైక్ కొట్టడంతో మరింత దుమారం

నటి జాన్వీకపూర్ ఒక ఇన్‌స్టా పోస్ట్‌కు చేసిన లైక్ ఇప్పుడు సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. రామ్ చరణ్ హీరోగా బుచ్చిబాబు దర్శకత్వంలో తెరకెక్కిన 'పెద్ది' తాజాగా ప్రేక్షకుల ముందుకువచ్చింది. దీనికి సంబంధించి ఇన్‌స్టాలో ఓ పేజ్ పెట్టిన రివ్యూను జాన్వీకపూర్ లైక్ చేశారు. అయితే ఆ రివ్యూలో జాన్వీకపూర్ పాత్రకు సరైన ప్రాధాన్యం దక్కలేదని రాశారు. 'పెద్ది: భారతీయ సినిమా చరిత్రలో ఒక కథానాయికకి జరిగిన అత్యంత అవమానం' అని హెడ్డింగ్ పెట్టారు. దీన్ని జాన్వీ లైక్ చేయడం ఒక్కసారిగా హాట్ టాపిక్‌గా మారింది. తన పాత్రకు ప్రాధాన్యం దక్కలేదని జాన్వీ స్వయంగా సమర్థించారని కొందరు అంటుంటే.. పొరపాటున కొట్టి ఉంటారని మరికొందరు భావిస్తున్నారు. ఈ వార్తలు రావడంతో జాన్వీ ఆ పోస్ట్‌ను అన్‌లైక్ చేశారు. అయితే ఈలోపే దీనికి సంబంధించిన స్క్రీన్‌షాట్‌లు నెట్టింట ప్రత్యక్షమయ్యాయి. రూ.350 కోట్ల భారీ బ్జడెట్‌తో తెరకెక్కిన ఈ చిత్రంలో జాన్వీకపూర్ 'అచ్చియమ్మ' పాత్రలో కనిపించిన విషయం తెలిసిందే. ఇక భారీ అంచనాల మధ్య విడుదలైన ఈ సినిమా తొలిరోజు కలెక్షన్లలో జోరు చూపించింది. మొదటి రోజు ప్రీమియర్స్‌తో కలిపి రూ.135 కోట్లు వసూలు చేసింది.



# జూలైలో విడుదల కానున్న ది ఇండియా స్టోరీ

భారతదేశంలో జరిగిన కొన్ని నమ్మలేని సంచలన నిజాల ఆధారంగా తెరకెక్కుతున్న మోస్ట్ అవేటెడ్ అండ్ హార్డ్ హిట్టింగ్ మూవీ 'ది ఇండియా స్టోరీ'. 'స్లో పాయిజన్ ఇన్ ప్రోగ్రెస్' అనే పవర్‌ఫుల్ ట్యాగ్‌లైన్‌తో వస్తున్న ఈ చిత్రంలో కాజల్ అగర్వాల్ ప్రధాన పాత్రలో నటిస్తుండగా, శ్రేయాస్ తల్పాడే కీలక పాత్రలో నటిస్తున్నాడు. సాగర్ బీ దేశ్‌పాండే దర్శకత్వం వహిస్తున్నాడు. తాజాగా ఈ సినిమా విడుదల తేదీతో పాటు టీజర్‌ను విడుదల చేసింది చిత్రబృందం. ఈ చిత్రం జూలై 24న ప్రపంచవ్యాప్తంగా భారీ ఎత్తున థియేటర్లలో విడుదల కానుంది. దేశవ్యాప్తంగా ఉన్న సినిమా ప్రియులను ఆకట్టుకునేలా ఈ చిత్రాన్ని హిందీ, తమిళం మరియు తెలుగు భాషల్లో ఒకేసారి ప్రేక్షకుల ముందుకు తీసుకురాబోతున్నారు. ఇక టీజర్ చూస్తుంటే.. సమాజంలో దాగి ఉన్న అత్యంత దిగ్భ్రాం÷-రతికరమైన నిజాలను, తెరవెనుక జరిగిన పరిణామాలను కళ్లకు కట్టినట్లు చూపించబోతున్నామని చిత్ర యూనిట్ ఈ సందర్భంగా ప్రకటించింది. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా అనౌన్స్‌మెంట్ పోస్టర్ సామాజిక మాధ్యమాల్లో విపరీతమైన ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒక విలక్షణమైన కథాంశంతో, ప్రేక్షకులను ఆలోచింపజేసే సస్పెన్స్ డ్రామాగా ఈ సినిమాను రూపొందించినట్లు తెలుస్తోంది.





'ఉప్పెన' సినిమాతో టాలీవుడ్‌లోకి బ్లాక్‌బస్టర్ ఎంట్రీ ఇచ్చిన మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, గత కొంతకాలంగా ఆశించిన స్థాయిలో విజయాలు లేకపోవడంతో తన తదుపరి ప్రాజెక్ట్ విషయంలో చాలా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. సాలిడ్ హిట్‌తో మళ్లీ ట్రాక్‌లోకి ఎక్కాలనే పట్టుదలతో ఉన్న ఈ యంగ్ హీరో, కథల ఎంపిక కోసం గత మూడు సంవత్సరాలలో ఏకంగా 100కు పైగా స్క్రిప్ట్‌లను తిరస్కరించినట్లు ఇండస్ట్రీ వర్గాల్లో గట్టి టాక్ నడుస్తోంది. అయితే ఎట్టకేలకు ఈ సుదీర్ఘ నిరీక్షణకు తెరదించుతూ

# సుదీర్ఘ కాలం తరవాత వైష్ణవ్ తేజ్ మూవీకి ఓకే

వైష్ణవ్ తేజ్ తన తదుపరి సినిమాను అధికారికంగా ఖరారు చేశారు. యువ దర్శకుడు మహేష్ ఎస్ చెప్పిన ఒక కథ ఈ యంగ్ హీరోను ఎంతగానో ఆకట్టుకోవడంతో ఆయన వెంటనే ఈ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు తెలుస్తుంది. గతంలో సుధీర్ బాబు హీరోగా వచ్చిన 'హంట్' చిత్రానికి మహేష్ ఎస్ దర్శకత్వం వహించిన సంగతి తెలిసిందే. టాలీవుడ్‌లో వరుస క్రేజీ చిత్రాలను నిర్మిస్తున్న ప్రముఖ నిర్మాణ సంస్థ ఏకే ఎంటర్‌టైన్‌మెంట్స్ ఈ సినిమాను భారీ బ్జడెట్‌తో నిర్మించనుంది. ప్రస్తుతం ఈ సినిమాకు సంబంధించిన ప్రీ-ప్రొడక్షన్ పనులు హైదరాబాద్‌లో శరవేగంగా జరుగుతున్నాయి. వచ్చే నెలలో ఈ ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటనతో పాటు మిగిలిన నటీనటులు, సాంకేతిక నిపుణుల వివరాలను చిత్ర యూనిట్ వెల్లడించనుంది. ఆ వెంటనే సినిమా రెగ్యులర్ షూటింగ్‌ను కూడా ప్రారంభించడానికి ఏర్పాట్లు చేస్తున్నారు. సుదీర్ఘ విరామం తర్వాత ఎంతో ఆలోచించి వైష్ణవ్ తేజ్ ఓకే చేసిన ప్రాజెక్ట్ కావడంతో మెగా అభిమానుల్లో ఈ సినిమాపై అప్పుడే భారీ అంచనాలు నెలకొన్నాయి.




# టీమిండియా కొత్త కెప్టెన్ గా శ్రేయస్ అయ్యర్?



ఇండియా టీ20 క్రికెట్ లో మరో సంచలన మార్పుకు తెర లేవనుంది. టీ20 వరల్డ్ కప్ 2026 టైటిల్ గెలిచిన కొద్ది నెలలకే సూర్యకుమార్ యాదవ్ ను కెప్టెన్సీ నుంచి తప్పించడానికి బీసీసీఐ సిద్ధమైంది. అప్కమింగ్ ఐర్లాండ్, ఇంగ్లాండ్ టూర్లకు కొత్త కెప్టెన్ గా శ్రేయస్ అయ్యర్ బాధ్యతలు తీసుకోనున్నట్లు పలు కథనాల్లో వెల్లడైంది. ఆన్‌లైన్ లో జరగబోయే బీసీసీఐ అపెక్స్ కౌన్సిల్ మీటింగ్ లో ఈ డెసిషన్ ను అఫీషియల్ గా అనౌన్స్ చేయనున్నారు. సూర్య స్థానంలో నాలుగో నంబర్ బ్యాటర్ గా, లీడర్ గా శ్రేయస్ ను నియమించాలనే నిర్ణయం ఆల్రెడీ జరిగిపోయింది. అలాగే అక్షర్ పటేల్ ప్లేస్ లో యంగ్ ప్లేయర్ తిలక్ వర్మను వైస్ కెప్టెన్ గా ప్రమోట్ చేయనున్నారు. హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్ సూర్యకుమార్ యాదవ్ ప్లేస్ లో సంజూ శాంసన్ ను టీ20 కెప్టెన్ చేయాలని గట్టిగా కోరుకున్నట్లు సమాచారం. అయితే బీసీసీఐ చీఫ్ సెలెక్టర్ అజిత్ అగార్కర్ దీనికి అంగీకరించలేదు. సెలెక్షన్ కమిటీలోని ఇతర మెంబర్స్ కూడా గంభీర్ ప్రతిపాదనతో విభేదించారు. శాంసన్ కెరీర్ లో కన్సిస్టెన్సీ లేకపోవడమే దీనికి మెయిన్ రీజన్ అని వాళ్లు భావించారు. వరల్డ్ కప్ గెలిపించడంలో సంజూ కీలక పాత్ర పోషించినప్పటికీ, అతడిని లాంగ్ టర్మ్ కెప్టెన్సీ ఆప్షన్ గా సెలెక్టర్లు చూడటం లేదు. అంత పెద్ద రెస్పాన్సిబిలిటీ ఇవ్వడానికి ఇది సరైన టైమ్ కాదని సెలెక్టర్లు స్పష్టం చేశాడు.వరల్డ్ కప్ విన్నింగ్ స్క్వాడ్ లో లేని శ్రేయస్ అయ్యర్ ఐపీఎల్ లో మాత్రం అద్భుతంగా రాణించాడు. ఐపీఎల్ 2025 లో పంజాబ్ కింగ్స్ ను ఫైనల్స్ కు తీసుకెళ్లిన శ్రేయస్, రీసెంట్ గా ముగిసిన ఐపీఎల్ 2026 సీజన్ లో కూడా బ్యాట్ తో మెరిశాడు. పంజాబ్ టీమ్ ప్లే ఆఫ్స్ చేరనప్పటికీ, శ్రేయస్ 14 మ్యాచుల్లో 168.81 స్ట్రైక్ రేట్ తో 498 రన్స్ చేశాడు. ఇందులో ఒక సెంచరీ, ఐదు హాఫ్ సెంచరీలు ఉన్నాయి.



## లార్డ్స్‌లో న్యూజిలాండ్ 113కే ఆలౌట్



లార్డ్స్ మైదానం వేదికగా జరుగుతున్న ఇంగ్లండ్ – న్యూజిలాండ్ మొదటి టెస్టు ఆసక్తికరంగా మారింది. తొలి ఇన్నింగ్స్‌లో ఇంగ్లండ్ 140 పరుగులకు ఆలౌట్ కాగా.. న్యూజిలాండ్ 113 పరుగులకే పది వికెట్లు కోల్పోయింది. 65/6తో రెండో రోజు ఆట ప్రారంభించిన న్యూజిలాండ్ తొలి బంతికే గ్లెన్ ఫిలిప్స్ వికెట్ కోల్పోయింది. ఫిలిప్స్ అవుటయినప్పటికీ న్యూజిలాండ్ టెయిలెండర్స్ రాణించడం విశేషం. కైల్ జెమీసన్ రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 38 పరుగులతో నాటౌట్‌గా నిలిచాడు.ఇంగ్లండ్ – న్యూజిలాండ్ మధ్య జరుగుతున్న లార్డ్స్ టెస్టు రసవత్తరంగా సాగుతోంది. ఈ టెస్టులో టాస్ గెలిచి బౌలింగ్ ఎంచుకున్న న్యూజిలాండ్ జట్టు ఇంగ్లండ్‌ను తొలి ఇన్నింగ్స్ 140 పరుగులకే ఆలౌట్ చేసింది. ఇంగ్లండ్ కూడా అదే జోష్‌తో న్యూజిలాండ్ ఆరు వికెట్లు పడగొట్టింది. తొలి రోజే ఇరు జట్లు 16 వికెట్లు కోల్పోయింది. మొదటి రోజు ఆట ముగిసే సమయానికి కివీస్ 65/7తో ముగించింది. రెండో రోజు ఆట ప్రారంభమైన తొలి బంతికే గ్లెన్ ఫిలిప్స్ వికెట్ కోల్పోయాడు. ఇంగ్లండ్ బౌలర్ జోష్ టంగ్ తొలి బంతికే ఫిలిప్స్‌ను క్లీన్ బౌల్డ్ చేశాడు. దాంతో న్యూజిలాండ్ 80 పరుగుల లోపే ఆలౌట్ అవుతుందని అందరూ అనుకున్నారు. కానీ బౌలింగ్‌లో ఐదు వికెట్లు తీసుకున్న జెమీసన్.. బ్యాట్‌తో కూడా రెచ్చిపోవడంతో న్యూజిలాండ్ 100 పరుగులు దాటేసింది. జెమీసన్‌కు తోడు నాథన్ స్మిత్ కూడా రాణించాడు. ఆఖర్లో వరుస వికెట్లు పడటంతో ఇంగ్లండ్ మొదటి ఇన్నింగ్స్ స్కోర్‌కు 27 పరుగుల దూరంలో కివీస్ ఆలౌట్ అయింది. ఓవర్ నైట్ స్కోర్ 65/7 స్కోర్‌తో రెండో రోజు బ్యాటింగ్‌కి వచ్చిన న్యూజిలాండ్ జట్టు తొలి సెషన్‌లోనే ఆలౌట్ అయింది. గ్లెన్ ఫిలిప్స్ 65 పరుగుల వద్ద అవుటైన తర్వాత న్యూజిలాండ్ టెయిలెండర్స్ 48 పరుగులు జోడించడం విశేషం. కైల్ జెమీసన్ 29 బంతుల్లో రెండు ఫోర్లు, మూడు సిక్సర్లతో 38 పరుగులతో నాటౌట్‌గా నిలిచి, ఇంగ్లండ్ బౌలర్లకు కాసేపు చెమటలు పట్టించాడు. అవతలి ఎండ్‌లో మరో బ్యాటర్ నిలబడినా మొదటి ఇన్నింగ్స్‌లో న్యూజిలాండ్ లీడింగ్‌లోకి వచ్చేసేది. విలియమ్ ఓరూర్క్ 1, మ్యాట్ హెన్రీ డకౌట్ కావడంతో 113 పరుగులకే ఆలౌట్ కావాల్సి వచ్చింది. ఇంగ్లండ్ బౌలర్లలో ఓలీ రాబిన్సన్ ఐదు వికెట్లు తీసుకోగా, జోష్ టంగ్ మూడు వికెట్లు పడగొట్టాడు. గస్ అట్కిన్సన్ రెండు వికెట్లు తీసుకున్నాడు.

# రాబిన్సన్ బౌలింగ్‌లో వైభవ్ ఆడగలడా..?

ఇంగ్లండ్ పేసర్ రాబిన్సన్ నిప్పులు చెరిగాడు. తొలి ఓవర్‌లోనే మూడు వికెట్లు తీసి అందర్నీ ఆశ్చర్యపరిచాడు. మూడు టెస్టల సిరీస్‌లో భాగంగా న్యూజిలాండ్‌తో లార్డ్స్ వేదికగా జరుగుతున్న తొలి మ్యాచ్‌లో రాబిన్సన్ ఈ ఫీట్ సాధించాడు. గురువారం ప్రారంభమైన ఈ మ్యాచ్‌లో తొలి రోజు ఫస్ట్ ఓవర్‌తోనే రాబిన్సన్ ఆకట్టుకున్నాడు. మెయిడిన్ ఓవర్‌తో పాటు మూడు కీలక వికెట్లు తీసాడు. రాబిన్సన్ ప్రదర్శనను చూసిన క్రికెట్ అభిమానులు.. వైభవ్ సూర్యవంశీని తెరపైకి తీసుకొచ్చాడు. రాబిన్సన్ బౌలింగ్‌లో వైభవ్ నిలబడగలడా? అనే చర్చకు తెరలేపారు. వర్షం కారణంగా ఈ టెస్ట్ మ్యాచ్‌కు కాసేపు అంతరాయం కలిగింది. ఆ తర్వాత కండిషన్స్ స్వింగ్‌కు అనుకూలించడంతో రాబిన్సన్ చెలరేగాడు. తొలి రెండు బంతులను డాట్ చేసిన అతను.. మూడో బంతిని డేవాన్ కాన్వేను ఔట్ చేశాడు. నాలుగో బంతిని డాట్ చేయగా.. ఐదో బంతికి కేన్ విలియమ్సన్ వెనుదిరిగాడు. ఆరో బంతికి రచిన్ రవీంద్రను పెవిలియన్ చేర్చి న్యూజిలాండ్‌ను కోలుకోలేని దెబ్బతీసాడు. మూడు వికెట్లతో పాటు మెయిడెన్ ఓవర్ వేసి ఇంగ్లండ్‌కు అదిరిపోయే ఆరంభాన్ని అందించాడు. ఈ ఓవర్‌కు సంబంధించిన వీడియో నెట్టింట వైరల్‌గా మారింది. ఈ నేపథ్యంలోనే ఆసక్తికర ప్రశ్న తెరపైకి వచ్చింది. ఇలాంటి అద్భుతమైన స్వింగ్ బౌలింగ్‌ను 15 ఏళ్ల వైభవ్ సూర్యవంశీ ఆడగలడా? అనే చర్చ మొదలైంది. 'వైభవ్ ఇలాంటి స్వింగ్ కండిషన్స్‌లో నిలబడటం కష్టమే' అని కొందరు అంటే.. మరికొందరు అతను ఇంకా భారత జట్టుకు ఆడలేదని, ఇలాంటి కఠిన పరిస్థితుల్లో ఎలా ఆడతాడో అంచనా వేయడం సరికాదని కామెంట్ చేశారు.ఐపీఎల్‌లో వరల్డ్ క్లాస్ బౌలర్లు అయిన బుమ్రా, భువనేశ్వర్ కుమార్, రబాడ, జోష్ హేజిల్ వుడ్, మిచెల్ స్టార్క్‌లను చితక్కొట్టిన వైభవ్ సూర్యవంశీకి రాబిన్సన్ పెద్ద లెక్క కాదని మరికొందరు అభిప్రాయపడుతున్నారు. ఏది ఏమైనా ఐపీఎల్ ఆడినంత సులువు టెస్ట్ క్రికెట్ కాదని ఇంకొందరు కామెంట్ చేస్తున్నారు. బౌలర్లు రాజ్యమేలుతున్న ఈ మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన ఇంగ్లండ్ 140 పరుగులకు ఆలౌటవ్వగా.. న్యూజిలాండ్ 113 పరుగులకే కుప్పకూలింది. ఇంగ్లండ్‌లో హ్యారీ బ్రూక్(56) ఒక్కడే హాఫ్ సెంచరీ చేయగా.. న్యూజిలాండ్‌లో కైల్ జెమీసన్(38 నాటౌట్), గ్లెన్ ఫిలిప్స్(34) టాప్ స్కోరర్లుగా నిలిచారు. న్యూజిలాండ్ బౌలర్లలో కైల్ జెమీసన్(5/62) ఐదు వికెట్లు తీయగా.. ఇంగ్లండ్ రాబిన్సన్(5/39) ఈ ఫీట్ సాధించాడు. 27 ప రుగుల స్వల్ప ఆధిక్యంతో రెండో ఇన్నింగ్స్ ప్రారంభించిన ఇంగ్లండ్ నిలకడగా ఆడుతోంది.



## కోహ్లీకి భారత్‌లో ఉండటం ఇష్టం లేదు

ఇంగ్లండ్ మాజీ ఆల్‌రౌండర్

లియామ్ లివింగ్ స్టోన్

టీమిండియా స్టార్ బ్యాటర్, ఆర్‌సీబీ మాజీ కెప్టెన్ విరాట్ కోహ్లీకి భారత్‌లో ఉండటం ఇష్టం లేదని సన్‌రైజర్స్ హైదరాబాద్ ప్లేయర్, ఇంగ్లండ్ మాజీ ఆల్‌రౌండర్ లియామ్ లివింగ్ స్టోన్ అన్నాడు. ప్రశాంతమైన జీవితాన్ని విరాట్ కోహ్లీ కోరుకుంటున్నాడని, కుటుంబంతో ఎక్కువ సమయాన్ని గడపాలనుకుంటున్నాడని చెప్పాడు. దాంతోనే లండన్‌లో సెటిల్ అయ్యాడని తెలిపాడు. ప్రస్తుతం భారత్‌తో తాను గడుపుతున్న జీవితాన్ని కోహ్లీ పెద్దగా కోరుకోవడం లేదని, అందరి కళ్లూ ఎప్పుడూ తనపైనే ఉండాలని అతను అస్సలు అనుకోడని స్పష్టం చేశాడు. విరాట్ కోహ్లీ చాలా మంచి వ్యక్తి అని చెప్పుకొచ్చాడు. ఐపీఎల్ 2025 సీజన్‌లో ఆర్‌సీబీకి ప్రాతినిధ్యం వహించిన లియామ్ లివింగ్ స్టోన్.. తాజా సీజన్‌లో సన్‌రైజర్స్‌కు ఆడాడు. ఇటీవలే ఐపీఎల్ ముగియడంతో స్వదేశానికి వెళ్లిన లివింగ్ స్టోన్.. అక్కడ ఇంగ్లండ్ మాజీ క్రికెటర్లతో కలిసి ఓ పాడ్‌కాస్ట్ ఇంటర్వ్యూలో పాల్గొన్నాడు. ఈ సందర్భంగా కోహ్లీపై ప్రశంసల జల్లు కురిపించాడు. 'విరాట్ కోహ్లీ అద్భుతమైన వ్యక్తి. నేను ఎప్పుడూ అతనికి ప్రత్యర్థిగానే ఆడాను. కోహ్లీ ఎప్పుడూ నవ్వుతూనే కనిపిస్తాడు. అతనితో గొడవకు దిగాలనుకుంటే అతను కూడా అదే రీతిలో బదులిస్తాడు. కానీ మైదానంలో మాత్రం అత్యంత పోటీతత్వంతో ఉంటాడు. విరాట్ కోహ్లీ.. బౌండరీ లైన్ దాటి మైదానంలో అడుగుపెట్టగానే భిన్నమైన వ్యక్తిగా మారిపోతాడు. కానీ మైదానం బయట అతను చాలా మంచి వ్యక్తి. చాలా ప్రశాంతంగా ఉంటాడు. తన కుటుంబంతో ఎక్కువ సమయాన్ని గడిపేందుకు ఇష్టపడుతాడు. చాలా ప్రశాంతమైన స్వభావం ఉన్నప్పటికీ.. భారత్‌లో ఉండేందుకు కోహ్లీ ఇష్టపడటం లేదు. ప్రస్తుతం భారత్‌లో అతను గడుపుతున్న జీవితాన్ని కోహ్లీ కోరుకోవడం లేదు. అందరి కళ్లూ ఎప్పుడూ తనపైనే ఉండాలని అతను అస్సలు అనుకోడు. అందుకే లండన్‌లో సెటిల్ అయ్యాడు. అతను నిజంగానే చాలా మంచి వ్యక్తి. మైదానంలో నేను చూసిన ఆటగాళ్లలో అత్యంత పోటీతత్వం కలిగిన ప్లేయర్ విరాట్ కోహ్లీ మాత్రమే. ఆర్‌సీబీ కోచింగ్ స్టాఫ్ మోబాట్, ఆండీ ఫ్లవర్ విరాట్ కోహ్లీ ఆడే విధానాన్ని మార్చారు. ఈ మార్పు చేయడానికి వారు ఎంతో సాహసం చేశారు. కొంచెం దూకుడుగా ఆడాలని, ఎక్కువ సిక్సర్లు కొట్టాలని కోహ్లీ సూచించాడు. పవర్ ప్లేలో దూకుడుగా ఆడాలని చెప్పారు. దాంతో కోహ్లీ ఆటతీరు పూర్తిగా మారిపోయింది. గతానికి భిన్నంగా కోహ్లీ దూకుడుగా ఆడుతున్నాడు. స్పిన్ బౌలింగ్‌లోనూ భారీ షాట్స్ ఆడుతున్నాడు.'అని లివింగ్ స్టోన్ చెప్పుకొచ్చాడు. విరాట్ కోహ్లీ తన కుటుంబంతో లండన్‌లో సెటిల్ అయిన సంగతి తెలిసిందే. తన కొడుకు అకాయ్ కోహ్లీ కూడా అక్కడే జన్మించాడు. విరాట్ కోహ్లీ లండన్ పౌరసత్వం తీసుకోబోతున్నాడనే ప్రచారం కూడా జోరుగా సాగింది. వ్యక్తిగత స్వేచ్ఛ, మీడియా హైప్ నుంచి తన పిల్లలను రక్షించుకునేందుకు విరుష్క దంపతులు లండన్‌ను తమ నివాస స్థల



Printed, published and edited by Makam Gangadhar H. No. 11-5-565, Bhagyalaxmi Towers, Venkateswara Colony, saroornagar, Ranga Reddy Dist. 500 035. T. GOwened by Makam Gangadhar and Printed at Ratna Graphics, H. No. 2-3-703/7, Tirumala Nagar Colony, Opp: Amberpet Police Line, Hyderabad - 500013 T. G.H. No. 11-5-565, Bhagya Lakshmi Towers, Venkateshwara Colony, Saroornagar, Rangareddy Dist. 500 035. T. G. Editor & Managing Director : Makam Gangadhar +919393446188, PRGI No. TGTEL/2026/A1889